


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 05-11-2019 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 49 పేజీలు : 8 వెల : 1 రూపాయి



# ఇసుక కొరత తాత్కాలికమే

- యుద్ధప్రాతిపదికన రోడ్లకు మరమ్మతులు
- రూ. 625 కోట్లు ఖర్చు
- రోడ్ల నిర్మాణంలో ప్లాస్టిక్ వినియోగం
- కనకదుర్గ వారధిని సత్వరమే పూర్తి చేయాలి
- ఆర్ అండ్ బి శాఖలో ఉన్న ఖాళీలను గుర్తించాలి
- రోడ్లు, భవనాల శాఖపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష

అమరావతి: నదుల్లో వరద తగ్గగానే ఇసుక సరఫరా బాగా పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఇసుక కొరత అనేది తాత్కాలిక సమస్య అని సీఎం వైఎస్ జగన్ అన్నారు. నదులకు 90 రోజులుగా ఊహించని రీతిలో వరద వస్తోందని.. 265పైగా ఇసుక రీచ్‌ల్లో ప్రస్తుతం 61 మాత్రమే పనిచేస్తున్నాయని తెలిపారు. మిగతా రీచ్‌లన్నీ వరదనీటిలోనే ఉన్నాయని వెల్లడించారు. వరద దృష్ట్యా ఇసుక తీయడం కష్టంగా ఉందని పేర్కొన్నారు. లారీలు, ట్రాక్టర్లు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. 90 రోజులుగా కృష్ణా, గోదావరి, వంశధార, నాగావళి, పెన్నా నదులకు వరద కొనసాగుతోందని సీఎం వైఎస్ జగన్ గుర్తుచేశారు. నిరంతరం వరదల వల్ల ఇసుక సమస్య వస్తోందన్నారు. గత ఐదేళ్లుగా ఇసుక మాఫియా నడిచిందని విమర్శించారు. ఈ నెలాఖరు నాటికి ఇసుక సమస్య తీరుతుందని తెలిపారు. తాము అవినీతికి ఆస్కారం లేకుండా ఇసుక సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. పేదలకు మేలు చేసేలా మార్గదర్శకాలు రూపొందించి.. కి.మీకు రూ. 4.90కు ఎవరైతే ఇసుక రవాణా చేస్తారో వారినే రమ్మన్నామని వివరించారు. ప్రాధాన్యతా రంగాలకు ఇసుక ఇవ్వడానికి వెంటనే ప్రత్యేక స్టాక్ యార్డులు కూడా ఇస్తామన్నారు. ఇసుక అనేది తాత్కాలిక సమస్య మాత్రమేనని సీఎం మరోసారి స్పష్టం చేశారు.

రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్లను వెంటనే గుర్తించి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ముఖ్యమంత్రి తరువాయి 2లో..

# వైఎస్సార్‌సీపీలో చేరిన అయ్యన్న సోదరుడు



అమరావతి : టీడీపీ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుకు గట్టి షాక్ తగిలింది. ఆయన సోదరుడు సన్యాసిపాత్రుడు.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కుటుంబ సభ్యులతో సహా పార్టీలో చేరుతున్న సన్యాసిపాత్రుడుని సీఎం జగన్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సన్యాసిపాత్రుడుతో పాటు భార్య అనిత, నర్సీపట్నం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. కాగా సన్యాసిపాత్రుడు నర్సీపట్నం మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా పనిచేసిన విషయం తెలిసిందే. ఇక ఆయన సతీమణి అనిత మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా విధులు నిర్వర్తించారు. కాగా టీడీపీ తీరుతో మనస్తాపం చెందిన సన్యాసిపాత్రుడు తరువాయి 2లో..

# భాషా పండితులు, పీఈటీలు.. స్కూల్ అసిస్టెంట్లే

- దశాబ్దాల కలను సాకరం చేసిన ప్రభుత్వం
- పదోన్నతుల ఉత్తర్వుల అమలుపై జీవో నం.77 విడుదల

అమరావతి: రాష్ట్రంలో భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీ) ఏళ్ల తరబడి సాగిస్తున్న పోరాటం ఎట్టకేలకు ఫలించింది. పదోన్నతులు, సమాన పనికి సమాన వేతనం కోసం ఎదురు చూసిన వేలాది మంది పండితులు, పీఈటీల కల నెరవేరింది. స్కూల్ అసిస్టెంట్లుగా ఉన్నతీకరణ అయిన భాషా పండితులు, పీఈటీ పోస్టుల్లోకి భాషా పండితులు, వ్యాయమ ఉపాధ్యాయులకు పదోన్నతులకు అవకాశం కల్పిస్తూ పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్ గతంలో ఉత్తర్వులు జారీచేయగా, వాటి అమలుపై జీవో నం.77 ఇచ్చారు. ఈ ఉత్తర్వులతో రాష్ట్రంలోని 12,827 మంది తరువాయి 2లో..

# ఏపీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం బదిలీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం బదిలీ అయ్యారు. ఆయనను గుంటూరు జిల్లా బాపట్లలోని ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఏపీహెచ్ఆర్‌డీ) డైరెక్టర్ జనరల్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సీసీఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేస్తున్న నీరబ్ కుమార్ ప్రసాద్‌ను తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

# స్వయంకృషితో ఎదిగిన వ్యక్తిని

- అన్నను అడ్డుపెట్టుకుని ఎదగలేదు
- పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్



విశాఖపట్నం : అన్నను అడ్డుపెట్టుకుని ఎదిగిన వాడిని కాదని.. తాను స్వయంకృషితో ఎదిగిన వ్యక్తిని అని మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. సినిమా వాళ్లంటే తమకు గౌరవం ఉందని.. అయితే పవన్ భాష మాత్రం మరీ దారుణంగా ఉందని ధ్వజ మెత్తారు. లాంగ్ మార్చ్ పేరిట విశాఖపట్నంలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఏర్పాటు చేసిన సభలో చేసిన వ్యాఖ్యలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. కాపు యువతను పక్కదోవ పట్టించేందుకే పవన్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఆదివారం నాటి మీటింగ్ తర్వాత పవన్ అమాయకత్వం, అపరిపక్వత పూర్తిగా బయటపడ్డాయని అన్నారు. పవన్ అజ్ఞాతవాసి కాదు అజ్ఞానవాసి అని ఎద్దేవా తరువాయి 2లో..

# తహశీల్దార్ సజీవ దహనం



హయత్‌నగర్: తెలంగాణలో సంచలనం సృష్టించిన రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ తహశీల్దార్ హత్య కేసులో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. తహశీల్దార్ విజయారెడ్డిని సజీవ దహనం చేసిన వ్యక్తిని కూర సురేశ్ ముదిరాజ్‌గా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం అతడు హయత్‌నగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడు ఎందుకు ఈ ఘాతుకానికి తరువాయి 2లో..



# వీఎంఆర్డీఏ కార్యాలయంలో నిపుణుల కమిటీ సమావేశం

- గిరిజనాభివృద్ధికి ప్రణాళికలు
- పవర్ పాయింట్ ద్వారా వివరణ
- జిల్లా కలెక్టర్ వినయ్ చంద్

సిరిపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిపై జి.ఎన్. రావు అధ్యక్షతన ఏడుగురు సభ్యులతో నియమించిన నిపుణుల కమిటీ సోమవారం వీఎంఆర్డీఏ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. విశాఖ సిటీలో పలు ప్రాంతాలను సందర్శించిన కమిటీ సభ్యులు సోమవారం పలు శాఖల అధికారులతో సమావేశమై విశాఖపట్నం సమగ్ర సమాచారాన్ని సేకరించింది.

పవర్ పాయింట్ ద్వారా జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ విశాఖ సమగ్ర సమాచారాన్ని కమిటీ సభ్యులకు వివరించారు. జిల్లా భౌగోళిక, శీతోష్ణస్థితి, జనాభా, ఆర్థిక, పారిశ్రామిక అంశాలతో పాటు వర్షపాతం, రెసిడెన్షియల్, కమర్షియల్ కు భూ వినియోగం, ప్లాన్డ్ ఏరియా, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, నీటి, విద్యుత్ సరఫరా, మట్టి రకాలు, పరిశ్రమలు, రహదారులు, రైల్వే, విమాన సర్వీసులు, ప్రతిపాదిత మెట్రో రైల్, ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టులు, భవిష్యత్ లో చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి క్షుణ్ణంగా వివరించారు.

జీవీఎంసీ కమిషనర్ సృజన స్మార్ట్ సిటి ప్రాజెక్టు గురించి వివరించారు. 620 చ.కి.మీల పరిధిలో 2 వేల కోట్ల రూపాయలతో విశాఖ సిటి అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేశామని వివరించారు.

అభివృద్ధికి గల అవకాశాలను, అవరోధాలను వివరించారు. వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు వీఎంఆర్డీఏ పరిధి లో చేపట్టనున్న ప్రాజెక్టుల గురించి వివరించారు. మాస్టర్ ప్లాన్, భూ వనరులు, ఐ.టి హబ్, హెల్త్ జోన్, ఇన్వెస్టర్స్ జోన్, టౌన్షిప్ అభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. ఐ.టి.డి.ఏ పి.ఓ బాలాజి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో చేపడుతున్న కార్యక్రమాలను, అవసరమగు వనరుల గురించి వివరించారు. కమిషనర్ ఆఫ్ పోలీసు ఆర్.కె. మీనా మాట్లాడుతూ విశాఖపట్నం శాంతి భద్రతల విషయం లో ప్రశాంతమైన నగరమని తెలుపుతూ, పోలీసు శాఖ చేపడుతున్న అనేక చర్యల వలన సైబర్ క్రైమ్, ఇతర నేరాల సంఖ్య తగ్గుతున్నదని అన్నారు. కమిటీ ఛైర్మన్ జి.ఎన్.రావు మాట్లాడుతూ విశాఖపట్నం నగర ప్రాంతం లో చాలా భూమి అందుబాటు లో ఉందని, దానిని అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ళలో వీఎంఆర్డీఏ అభ్బివృద్ధి చేసిన భూ వివరాలను అడిగారు. కలెక్టర్ స్పందిస్తూ అభివృద్ధికి అనువుగా వుండే భూమిని గుర్తించడం జరుగుతోందని, త్వరలోనే వీఎంఆర్డీఏకు ఆ భూముని అభివృద్ధి కోసం అందజేస్తామని అన్నారు.

**కమిటీ సభ్యులను సన్మానించిన ఛైర్మన్ ద్రోణం రాజు**

సమావేశానంతరం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు ను కలిశారు. అనంతరం ఛైర్మన్ కలెక్టర్ తరువాయి 2లో..



# దేవీపురం ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజల్లితుంది







సబ్బవరం : మండలంలోని దేవీపురం ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని చెప్పవచ్చును. దేశ విదేశీయులు ఇక్కడకు వస్తుంటారు. దేవీపురం సబ్బవరానికి 5 కిలోమీటర్ల దరి ఉంది. సబ్బవరం ఆర్టీసి కాంప్లెక్స్‌లో దిగి అనకాపల్లి వెళ్లే బస్సులు ఎక్కాలి. లేదా పర్యాటకులు అనకాపల్లి వెళ్లే ఆటోల్లో కూడా వెళ్ల వచ్చును. దేవీపురాన్ని సుదూర ప్రాంతాల నుండి పర్యాటకులు వచ్చి దర్శించు కుంటారు. దేవీపురంలో రాజరాజేశ్వరీ అమ్మవారిని, శివుడిని దర్శించుకోవచ్చును. కార్తీకమాసంలో భక్తులు ఎక్కువగా వస్తుంటారు. ఇక్కడ ప్రత్యేకతలు ఏమిటంటే విశాలమైన ప్రదేశాలు, ఆహ్లాదకరమైన వాతావరణం, మామిడి తోటలు, జీడితోటలు ఉన్నాయి. ఇక్కడ స్త్రీ శక్తి రూపాల్లో దేవీపురంలో రాజరాజేశ్వరీ దేవీ కొలువుతీరింది. కార్తీకమాసం నెలరోజులు ప్రత్యేక పూజలు జరుగుతాయి. కార్తీక మాసం అంతా ఈ ప్రాంతం వనభోజనాలకు అనువైన ప్రదేశం. దేవీపురంలో 1365 శివలింగాలకు శ్రీ విద్యాట్రస్టు వారిచే ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఈ ప్రదేశం అంతా కాలుష్యం లేని ప్రదేశంగా ఉండడంతో పర్యాటకులకు ఎంతగానో ఆకర్షితమవుతుందని చెప్పవచ్చును.

## దేవీపురంనకు ప్రతీ ఆది, సోమవారాల్లో ఆర్టీసి బస్సు సౌకర్యం

సబ్బవరం : విశాఖపట్నం జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సబ్బవరం మండలంలోని దేవీపురం శ్రీరాజ రాజేశ్వరీదేవి పీఠానికి వచ్చే భక్తులకు, పర్యాటకులకు, కార్తీక మాసంను పురస్కరించుకుని ప్రత్యేక బస్సులు నడిపేందుకు విశాఖ పట్నం, అనకాపల్లి, విజయనగరం ఆర్టీసి డిపో మేనేజర్లు హామీ ఇచ్చారని విద్యా ట్రస్టు నిర్వాహకులు కె.ప్రభాకర్ సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ నెల 4వ తేదీ కార్తీకమాస ప్రధమ సోమ వారం నుండి ప్రతీ ఆది,సోమవారాల్లో భక్తులకు, పర్యాటకులకు నేరుగా దేవీపురం ఆలయ ప్రాంగణం వరకు బస్సు సౌకర్యం ఉన్నదని తెలిపారు. కావున ఉత్తరాంధ్ర జిల్లాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మ ఆశీస్సులు తీసుకుంటారని కోరారు.

## కిటకిటలాడిన శివాలయాలు

ఎస్.రాయవరం : కార్తీక మాసోత్సవాలలో మొదటి సోమవారం కావడంలో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువ జామునుండే భక్తులకు శివాలయాలకు బారులు తీరారు. శివా లయాలలోను ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

## 80కేజీల గంజాయి పట్టివేత



నాతవరం : ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 80 కేజీల గంజాయిని పట్టుకున్నామని నాతవరం ఎస్సై జె.రమేష్ తెలిపారు.

నాతవరం మండలం సరుగుడు జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏపి31 టిసి 8780 నెంబరు గల ఆటోలో గంజాయి పట్టుబడిం దన్నారు. గంజాయితో పాటు జి.మాడుగుల మండలం దేవరాపల్లి గ్రామానికి చెందిన వంతల శ్రీను అనే ఆటో డ్రైవర్‌ను అదుపులో తీసుకున్నామని తెలిపారు. గంజాయితో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు పరారయ్యారని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి గంజాయిని స్వాదీనం చేసుకున్నామని తెలిపారు.

## *704 కేజీల గంజాయి పట్టివేత*

నర్సీపట్నం : అక్రమంగా తరలిస్తున్న 704 కేజీల గంజాయిని సోమవారం పట్టుకున్నామని నర్సీపట్నం ఎక్సైజ్ సిఐ సంతోష్ తెలిపారు. ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ముందస్తు సమాచారం మేరకు తనిఖీలు చేస్తుండగా బొలెరో పికప్ వాహనంలో ప్లైవుడ్ మాటున గంజాయిని తరలిస్తున్నారన్నారు. వీటిని పట్టుకొని కర్ణాటకకు చెందిన ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగిందన్నారు.

వారి వద్ద నుంచి రూ.3500 నగదు, ఒక సెల్‌ఫోన్ స్వాదీనం చేసుకున్నామని సిఐ తెలిపారు.

## సంక్షేమ శాఖాధికారిణి పరిశీలన




: యానంలో పర్యటించిన ఐఏఎస్ అధికారిని కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి ఆది ద్రావిడ ,సాంఘిక సంక్షేమ శాఖ ఐఏఎస్ అధికారిని అలీస్ వెజ్ సోమవారం ఉదయం యానాం లో పర్యటించారు.

స్థానిక పరిపాలన అధికారి కార్యాలయంలో శాఖాపరమైన సమస్యలపై పరిపాలన అధికారి శివరాజ్ మీన అధ్యక్షతన ఆ శాఖల అదికారులతో కార్యదర్శి అలీజ్ వేజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. తక్షణమే స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్‌లో ఆమె పరిశీలించారు . అంగన్వాడి సెంటర్ లోని సాంఘిక సంక్షేమ శాఖ చేపడుతున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పరిపాలనా ఆదికారి శివ రాజ్ మీనా ,లంక లోవరాజు ,చింతా జోగి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు తప్పదు

**విజయభాను ప్రతినిధితో ట్రాఫిక్ ఎస్.ఐ. రామకృష్ణ**



పరవాడ : మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుతప్పదు పరవాడ ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు.సోమవారము విజయ భాను ప్రతినిదితో అయన మాట్లడుతూ మద్యంతాగి వాహనాలునడిపితే ఎంతటి వారికైనాజైలుతప్పదనీ హెచ్చ రించారు. త్రిపుల్ డ్రైవింగ్ చేయరాదని, ప్రతివాహ నదారుడు తప్పని సరిగా హెల్మేట్ దరించాలనీ కోరారు. హెల్మేట్ ధరించడము వలన ప్రాణాలును కాపాడుకోవచ్చు అని అన్నారు. మైనర్లు వాహనము నడుపరాదని, వాహనము నడిపే ప్రతీ ఒక్కరికి లైసెన్సు తప్పనిసరిగా ఉండాలనీ అన్నారు.

## పాఠశాలలో యోగా టీచర్ నియామకానికి చర్యలు



యానం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం ప్రాంతంలో ప్రతి పాఠశాలలోని యోగా టీచర్ల నియామకాలు చేప్పట్టేందుకు గాను సోమవారం కేంద్ర ఐఏఎస్ రూరల్ జాయింట్ అధికారి శ్రీనివాస్ తో సమీక్ష సమావేశం నిర్వహించామని పుదుచ్చేరి అరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణా రావు తెలిపారు స్థానికంగా ఉన్నటువంటి ప్రతి పాఠశాలలోని టీచర్లను నియమించాలని ఇప్పటికే కేంద్రానికి నివేదించడం జరిగిందని ఈ మేరకు సంబంధిత అధికారి శ్రీనివాస్ తో చర్చించడంతో 50/ వేతనాలు కేంద్ర 50/ పుదుచ్చేరి ప్రభుత్వ అందించే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు ఈనెల 16న పూర్తిస్థాయి నిర్ణయం తీసుకోవడం జరుగు తుంద న్నారు సావిత్రి నగర్ ,మెట్ట కూరు తదితర ప్రాంతాల్లోని క్రీడల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరడంతో దీనికి సంబంధించిన నిర్ణయం త్వరలో తీసుకోవడం జరుగుతుందన్నారు మెడికల్ కళాశాలలో క్రీడలను నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు యానాం ప్రాంతం సీఆర్జెడ్ జోన్ లో వచ్చే విధంగా ఈ నెలలో కేంద్ర రూరల్ జాయింట్ కార్యదర్శి ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ యానాం లో పర్యటించనున్నారు అని మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు అదేవిధంగా స్థానిక మత్స్యకారులకు అందించవలసిన స్కీమ్స్ కు సంబంధించి సంబంధిత అధికారి శంకర్ రావుతో చర్చించడం జరిగిందన్నారు.

మంగళవారం పుదుచ్చేరి కి చెందిన పలు సమస్యలు పరిష్కరించాలని కేంద్ర మంత్రుల , అదికారులను కలవ నున్నటు మంత్రి తెలిపారు

## నేడు జవహర్ నవోదయలో కళా ఉత్సవ్

మధురవాడ : మహా విశాఖ 4వ వార్డు పరిధి కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయలో మంగళవారం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఆరు గంటల వరకు కళా ఉత్సవ్ పోటీలు నిర్వ హించనున్నట్లు ప్రిన్సిపాల్ సంజయ్ తెలిపారు. పది జిల్లాల నవోదయలకు చెందిన సుమారు నూట యాభై మంది విద్యార్థులు గాత్ర సంగీతం, వాద్య సంగీతం, నృత్యం, బృంద గానం, చిత్రలేఖనం పోటీల్లో పాల్గొంటారని, పోటీలలో ప్రథమ బహుమతి విజేతలను బెంగుళూరులో జరగబోయే పోటీలకు పంపిస్తారు అని ప్రిన్సిపాల్ తెలిపారు.

## బ్రాండిక్స్ నిర్వాసితులకు ప్యాకేజీ ఇప్పించాలి



అచ్యుతాపురం : బ్రాండిక్స్ యాజమన్యం పూడిమడక బ్రాండిక్స్ పైప్ లైన్ నిర్వాసితుల జేఏసీతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేసి మిగిలిన 370 మందికి ప్యాకేజీ ఇప్పించాలని మత్స్యకార నాయకులు చోడిపల్లి అప్పారావు, మేరుగు అప్పలనాయుడు సోమవారం జిల్లా కలక్టరు కార్యలయంలో స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు.

మొదటి పేజీ తరువాయి

## ఇసుక కొరత తాత్కాలికమే

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రోడ్లు, భవనాల శాఖపై సీఎం సమీక్షించారు. విజయవాడ కనకదుర్గ వారధిని సత్వరమే పూర్తి చేయాలన్నారు. దుర్గగుడికి వచ్చే యాత్రికుల వల్ల పనులు నిలుపుదల చేస్తున్నామని, జనవరి నెలాఖారుకు పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు వివరణ ఇచ్చారు. బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్‌కు ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్లనూ కూడా పూర్తిచేయాలని సీఎం కోరాగా, డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. లని, జనవరిలో భర్తీ కోసం క్యాలెండర్‌ను విడుదల చేయనున్నట్లు సీఎం తెలిపారు.

ప్రతిపాదనలకు సీఎం అంగీకారం..

అమరావతి-అనంతపురం ఎక్స్‌ప్రెస్ వేపై సమావేశంలో చర్చ జరిగింది. భూ సేకరణపై ప్రధానంగా దృష్టిపెట్టి పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. ఇనీషియల్‌గా నాలుగు లైన్ల రోడ్డు, భవిష్యత్తు కోసం 8 లైన్ల రోడ్డు వరుకూ భూ సేకరణ చేస్తున్నామని అధికారులు తెలిపారు. భవిష్యత్ అవసరాల ద ృష్ట్యా ఆరు లైన్లకు సరిపడా టన్నెల్స్ ఉండేలా చూడాలని సీఎం సూచించారు. అమరావతి- అనంతపురం ఎక్స్‌ప్రెస్ వేను చిలకలూరి పేట బైపాస్‌కు అనుసంధానం చేసే ప్రతిపాదనకు సీఎం అంగీకారం తెలిపారు.

రోడ్లకు మహర్దశ

న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు ఇస్తున్న రూ. 6,400 కోట్లతో సుమారు 3,100 కిలోమీటర్లకు పైగా ఉన్న రోడ్ల అభివ ృద్ధి, అవసరమైన చోట కొత్త బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రస్తుతం ఉన్న రుణ సహాయం రూ.6,400 కోట్లనుంచి రూ.8,800 కోట్లకు పెంచేందుకు సీఎం నిర్ణయించారు. జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రాలకున్న రోడ్లకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవసాన దశలో ఉన్న 676 బ్రిడ్జిలను ఎన్డీబీ ప్రాజెక్టులో పెట్టాలని సీఎం ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బలోపేతానికి అధికారులు చేసిన ప్రతిపాదనలకు సీఎం సానుకూలంగా స్పందించారు.

జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ

సమీక్షలో నేషనల్ హైవేస్ అథారిటీస్ ఆఫ్ ఇండియా తరపున పాల్గొన్న రీజనల్ అధికారి అనిల్ దీక్షిత్.. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులను సీఎంకు వివరించారు. గుండుగొలను-గొల్లపూడి, కలపర్రు-మంగళగిరి బైపాస్ హైవేపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. పనుల్లో ఎక్కడ సమస్యలు వచ్చినా వెంటే జోక్యం చేసుకుని వెంటనే పరిష్కరించాలని సూచించారు. విజయవాడ నగరాన్ని ట్రాఫిక్ నుంచి విముక్తి చేసేందుకు ఇదొక పరిష్కారం అవుతుందని సీఎం అన్నారు. అనకాపల్లి %--% ఆనందపురం రోడ్డు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తవుతోందని ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఒంగోలు%--%కత్తిపూడి జాతీయ రహదారికి సంబంధించి కూడా అక్కడక్కడ చిన్నస్థాయిలో పనులు మిగిలిపోయాయని, వాటినికూడా పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. మరికొన్ని కొత్త ప్రాజెక్టులను సీఎంకు వివరించారు. రేణిగుంట నుంచి కడప, రేణిగుంట నుంచి నాయుడుపేట, నెల్లూరు నుంచి తడ వరకూ ఆరులైన్ల రహదారి తదితర ప్రాజెక్టులను వివరించారు.

## వైఎస్సార్‌సీపీలో చేరిన అయ్యన్న సోదరుడు

దంపతులు ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నర్సీపట్నం పర్యటనలో ఉండగానే సన్యాసిపాత్రుడు రాజీనామా చేసి పార్టీ అధిష్టానంతో పాటు సోదరుడు అయ్యన్నకు షాక్ ఇచ్చారు. రాజీనామా సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో రెండేళ్లుగా తనకు ప్రాధాన్యత లేకుండా చేశారన్నారు. గ్రూపు రాజకీయాలు ప్రోత్సహించారని ఆరోపించారు. ఈ విషయాలు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన చెందారు. తన పట్ల వ్యవహరించిన తీరుతో మనస్తాపం చెంది రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు.

## భాషా పండితులు, పీఈటీలు.. స్కూల్ అసిస్టెంట్లే

భాషా పండితులు, పీఈటీలలో అత్యధికులకు ప్రయోజనం చేకూరనుంది.

1983లో పోస్టుల అప్‌గ్రేడేషన్ ఉత్తర్వులు జారీ అయినప్పటినుంచి భాషా పండితులు, పీఈటీల పోరాటం కొనసాగుతూనే ఉంది. తమ పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతేడాది డిసెంబర్ 17న 10,224 భాషా పండితులు, 2,603 పీఈటీల పోస్టులను ఉన్నతీకరిస్తూ అప్పటి ప్రభుత్వం జీవో నం.91 విడుదల చేసింది. కానీ, సాకులు చెబుతూ ఆ జీవోను అమలు చేయలేదు. వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక వీరి సమస్యపై ప్రత్యేకంగా ద ృష్టి సారించారు. ఎస్ఏలుగా ఉన్నతీకరణ అయిన పండిత, పీఈటీ పోస్టుల్లోకి భాషాపండితుల, పీఈటీలకు పదోన్నతులు కల్పించింది. అర్హతలుండే సెకండరీ గ్రేడ్ టీచర్లకు సైతం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చి, వారికి న్యాయం చేకూర్చింది.

భాషా పండితులు, పీఈటీల కుటుంబాల్లో ఆనందం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి, భాషా పండితులు, పీఈటీల సమస్య తీవ్రతను వివరించగానే, వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నారని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఉన్నతీకరణ ఉత్తర్వులు విడుదల చేయడమే కాకుండా కౌన్సెలింగ్‌ను ఏర్పాటుచేసి భాషా పండితులు, పీఈటీ కుటుంబాల్లో ఆనందాన్ని నింపారన్నారు. ముఖ్యమంత్రికి క ృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, యస్.యల్.టి.ఎ. వ్యవస్థాపక అధ్యక్షుడు సిద్ధయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వయంకృషితో ఎదిగిన వ్యక్తిని

చేశారు. పుస్తకాలు చదివినంత మాత్రాన రాజకీయ నాయకులు కాలేరని పవన్‌కు చురకలు అంటించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ... చంద్రబాబు ట్రాప్‌లో పడి చాలా ఇప్పటికే చాలా మంది నష్టపోయారు... ఆయనకు ఇప్పుడు మీరు దొరికారు. కమ్యూనిస్టులు, బీజేపీలు ఎలా ఆవిర్భవించాయో.... వాటి సిద్ధాంతాలేమిటో తెలుసా....? టీడీపీ లాంటి అవకాశవాద పార్టీలతో పని చేస్తున్న పవన్.... సిద్ధాంత పరంగా వైరుధ్యం కలిగిన పార్టీలను ఎలా కలుపుకొందామనుకున్నారు....? టీడీపీతో మీరు కలిసిపోతే మాకు అభ్యంతరం లేదు. కానీ చీకటి ఒప్పందం దేనికి? పవన్ ఇంకా సినిమా భ్రమలోనే ఉన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు ఎవరైనా ఇసుక రవాణాలో వుంటే నిరూపించండి. గోదావరి, కృష్ణా జిల్లాల్లో వరదలు వచ్చాయి. వరదలు వస్తే ఇసుక తీయడం కష్టతరంగా మారుతుందన్న విషయం తెలుసా. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఎవరైనా మీకు కంప్లైంట్ ఇచ్చారా....? మీరు మాకు రెండు వారాలు టైం ఇచ్చేందేంటి...? వరద తగ్గితే ఇసుక పంపిణీని పునరుద్ధరిస్తాం అని పవన్ తీరును ఎండగట్టారు. లాంగ్ మార్చ్ పేరు చెప్పి 2 కిలోమీటర్లు కూడా నడవలేని పవన్.... రాజకీయాల్లో ఎలా రాణిస్తారు అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇక సీఎం జగన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులపై పవన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ... దేశంలో కేసులు లేని నాయకులు ఎవరు? కక్షపూరిత రాజకీయాల్లో ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టడం కొత్తేమీ కాదు. విజయసాయిరెడ్డిని విమర్శించే అర్హత పవన్‌కు లేదు. బొత్స, కన్నబాబుల గురించి వ్యక్తిగత విమర్శలు చేయడం అన్యాయం. కాపుల్లో మీరు తప్ప ఇంక ఎవరూ ఎదగకూడదా...?ఎందుకు మీకా అక్కసు...? భవన నిర్మాణ కార్మికుల కోసం తపన పడుతున్న పవన్.... ఒక సినిమా ఉచితంగా చేసి ఆ డబ్బు వాళ్ళకివ్వొచ్చు కదా...? పవన్ కల్యాణ్ ఇప్పటికే పార్టీ పెట్టి పరువు తీసుకున్నాడు. ఇంకా దిగజారిపోవద్దు. ఇష్టారీతిన మాట్లాడితే సహించేది లేదు అని హెచ్చరించారు.

## విఎంఆర్డిఏ కార్యాలయంలో నిపుణుల కమిటీ సమావేశం

వినయ్ చంద్, విఎంఆర్డిఏ, జీవీఎంసీ కమిషనర్ల తో కలసి కమిటీ సభ్యులను దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎల్.శివశంకర్, సహాయ కలెక్టర్ ప్రతిష్ట, జిల్లా రిజిస్ట్రార్ మన్మధ రావు, అటవీ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వ్యవసాయ, పశు సంవర్ధక, పరిశ్రమలు, ఇతర శాఖల అధికారులు హాజరైనారు.

## తహశీల్దార్ సజీవ దహనం

పాల్పడ్డాడనే దానిపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో తహశీల్దార్ కార్యాలయానికి సురేశ్ వచ్చాడు. తహశీల్దార్‌తో మాట్లాడాలంటూ పర్మిషన్ తీసుకుని విజయారెడ్డి గదిలోకి వెళ్లాడు. లంచ్‌కు వెళ్లాల్సిన ఆమె ఆగిపోయి అతడితో మాట్లాడారు. దాదాపు అరగంట పాటు అక్కడ ఉన్నాడు. తర్వాత ఆమెతో వాగ్వివాదానికి దిగినట్టు తెలిసింది. తర్వాత తలుపులు మూసేసి విజయారెడ్డిపై దాడిచేశాడు. అరుపులు విన్న విజయారెడ్డి డ్రైవర్ తలుపులు పగులగొట్టేందుకు ప్రయత్నించగా కాలిన గాయాలతో సురేశ్ బయటకు వచ్చాడు. విద్యుత్ షాట్ సర్క్యూట్ జరిగి మంటలు అంటుకున్నాయని చెబుతూ చొక్కా విప్పేసి అక్కడి నుంచి బయటకు పరుగులు పెట్టాడు. కాలిన గాయాలతో పోలీస్ స్టేషన్ ముందు పడిపోయాడు. అతడిని పోలీసులు ఆస్పత్రికి తరలించారు. సురేశ్‌కు 60 శాతం గాయాలయ్యాయి. హయత్‌నగర్ మండలం గౌరెల్లి గ్రామానికి చెందిన సురేశ్ భూవివాదం కారణంగానే ఈ దారుణానికి పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. తన భూమి సమస్యలు పరిష్కారించాలని కొంతకాలంగా సురేశ్ తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే విజయారెడ్డిని హత్య చేసినట్టు తెలుస్తోంది. విజయారెడ్డి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION** VIZAG

స్వచ్ఛ ఆంధ్ర — స్వచ్ఛ విశాఖ

Total No of Tenders :2 Date: 04.11.2019

| S. No | Tender Notice No. | No of Works | Estimate Cost | Download Starting Date | Download Ending Date | Last Date of Submission | Date of Tender Opening | Contact Phone No |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ANAKAPALLE EPROC. T.N.NO.12/2019-20/ EE-VII/DB/Dt:04.11.2019 | 1 No | Rs.12,71,942/- | 04.11.19 @ 8.00 PM | 19.11.19 @ 2.30 PM | 19.11.19 @ 3.00 PM | 19.11.19 @ 3.30 PM | 9704199235 |
| 2 | BHEEMILI ZONE E-PROC.SH.T.N.NO.15/ 2019-20/EE-VIII(WORKS)/ DB/ Date:04.11.2019 | 1 Work | Rs.169654.00 For Sl.No.01 | 04.11.19 @ 11.00 AM | 08.11.19 @ 3.00 PM | 08.11.19 @ 3.30 PM | 08.11.19 @ 3.35 PM | 0891-2746302 |
| | BHEEMILI ZONE T.N.NO.15/2019-20/ SE(W)/EE-VIII(WORKS)/ DB/ Date:04.11.2019 | 3 Works | Rs.4188290.00 For Sl.No.02 | 04.11.19 @ 4.00 PM | 19.11.19 @ 3.00 PM | 19.11.19 @ 3.30 PM | 19.11.19 @ 3.35 PM | 0891-2746302 |

**Note:** For any other details required in respect of above Tender Notice please contact Concerned Phone No before applying for Tender Schedules and visit us @ www.apeprocurement.gov.in

For Commissioner


### ఘనంగా శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో కార్తీక మాస మహోత్సవాలు ప్రారంభం

విశాఖపట్నం సిటీ : అస్సాం గార్డెన్స్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో ఘనంగా కార్తీకమాస మహోత్సవాలు ప్రారంభ మయ్యాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చ కులు జి.చంద్రమౌళీశ్వర శర్మ, భార్గవ్, సాయికృష్ణలు ఆలయంలో వేంచేసియున్న శ్రీ ఉమా చంద్రమౌళీశ్వరునికి అభిషేక ములు, పంచామృతాభిషేకములు, విభూది అర్చన, ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకములు అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. తదుపరి ఆలయ సన్నిదానంలో కార్తీక సోమవారం సందర్భంగా నారాయణసేవ (అన్నప్రసాద విత రణ) జరిగింది. పరిసర ప్రాంతవాసులు మరియు వివిధ ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ ఉమాచంద్రమౌళీశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. విచ్చేసిన వారందరికీ ఉచితంగా పులిహోర ప్రసాదం అందజేసినారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భూలోకమాత అమ్మవారి పండుగ



చోడవరం: మండలంలోని రాయపురాజుపేట గ్రామ ప్రజల ఆరాధ్య దేవత భూలోక మాత అమ్మవారి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయంతో పాటు గ్రామంలోని పలు వీధులను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

అలాగే సాయంత్రం అమ్మవారి ఆలయంకు భక్తులంతా ఊరేగింపుగా బయలుదేరి పసుపు, కుంకుమలు, చీరసారె అమ్మవారికి సమర్పించి దూపదీప నైవేధ్యాలతో విశేస పూజలు చేశారు. పండుగ ఉత్సవంలో రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు, వై.సి.పి, నాయకులు బొడ్డేడ సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ బొడ్డేడ అచ్చియ్యమ్మ, టీడీపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, మాజీ ఎంపీటీసి సభ్యులు బొడ్డేడ రాము నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కలెక్టర్‌కు 9 ఫోన్ కాల్స్



విశాఖపట్నం: సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తొమ్మిది మంది ఫోన్ చేసి తమ సమస్యలు తెలియజేశారు. భూ పరిరక్షణ ప్రత్యేక ఉప కలెక్టరు ఎస్. శ్రీనివాస మూర్తి ఫోన్ కాల్స్‌కు సమాధానాలు ఇచ్చారు. విశాఖపట్నం మద్దిల పాలెం నుండి జి వి ఎస్ భాస్కర్ ఫోన్ చేస్తూ తమ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నట్లు స్పందన లో ఫిర్యాదు చేశామని వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

రోలుగుంట మండలం బుచ్చింపేట గ్రామానికి చెందిన పోతురాజు నాయుడు తమ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లేందుకు సరి అయిన రోడ్డు సదుపాయం లేదని రోడ్డును బాగుచేసి విద్యుద్దీపాలు ఏర్పాటు చేయవలసిందిగా అభ్యర్థించారు. రాంబిల్లి మండలం నుండి శివ నారాయణ మూర్తి ఫోన్ చేస్తూ తమ ఇంటి పైనుండి విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని విద్యుత్ శాఖకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. నర్సీపట్నం నుండి శివ నారాయణ రాజు మాట్లాడుతూ పట్టణంలోని అబిద్ సెంటర్లో ఉన్న సహకార శాఖ దుకాణ సముదాయంలో తక్కువ అద్దెలు చెల్లిస్తున్నారని, ఉన్న షాపులకు అద్దెలు పెంచినట్లయితే శాఖకు ఆదాయం వస్తుందని సలహా ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలోని మీ సేవా కేంద్రాలలో ఫీజులు వసూలు చేస్తున్నారని, వాటిపై సరైన పర్యవేక్షణ లేదని, మీ సేవా కేంద్రాలు అన్ని ఒకే ప్రాంతంలో కేంద్రీక ృతమై ఉన్నాయి అని ఫిర్యాదు చేశారు.

విశాఖపట్నం నుండి రవికుమార్ ఫోన్ చేస్తూ నగరంలో హుదూద్ తుఫాను అనంతరం ఏడు ఆకుల చెట్లు నాటారని, వాటివలన శ్వాసకోశ ఇబ్బందులు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయని తెలియజేస్తూ తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

## ఏ.పి.టి.ఎఫ్. నూతన కార్యవర్గం ఏకగ్రీవం



చోడవరం: పట్టణంలోని కొత్తూరు జంక్షన్ మెయిన్ స్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం ఏకగ్రీవమైనట్లు ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు టి.త్రినాద్,స్టేట్ కౌన్సిలర్ ఏ.విజగన్నాధ రావు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా వి.గోవింద రావు, అధ్యక్షులుగా గొల్లు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా మోసూరు మహాలక్ష్మి నాయుడు, ఉపాధ్యక్షులుగా ఆర్.వి.ఎస్. సత్యనారాయణ, బి.వి.ఎన్. కుమారి, బి.వి.కె కిశోర్, పి. ఏసుదాసు ఎన్నిక కాగా, కార్యదర్శులుగా చిరంజీవి, అర్జున, నాగేష్, కమల కుమారి, ఆడిటర్లుగా సన్యాసిరావు, శ్రీనివాసరావు, రమని, మరో 21 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.

## సమస్త సిద్దులు పొందాలంటే గురుకృప తప్పనిసరి

- ఘనంగా రామానందగిరి గురుస్వామి వార్షికోత్సవాలు
- హనుమాన్ దీక్షా ప్రచారకులు రొంగలి పరశురామ్



చోడవరం : ఆధ్యాతికంగా మనకు ఎంత జ్ఞాన సంపద ఉన్నా, సమస్త సిద్దులు పొందాలన్నా, గురుకృప తప్పనిసరి అని దీనిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జి.జగన్నాధపురం, హనుమాన్ దీక్షా భక్తి, ప్రచారకులు రొంగలి పరశురామ్ గురుస్వామి అన్నారు. కె.కోటపాడు మండలం, పాడుగుపాలెం గ్రామంలో రామానందగిరి గురుస్వామి వార్షికోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గురుపీఠం గురుస్వామి లెక్కల రామానందం, భక్త బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పరశురామ్ గురుస్వామి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు సేవా భావం అలవరచుకోవాలని, పిల్లలకు ఆధ్యాత్మిక చింతన అలవాటు చేయడం ద్వారా భవిష్యత్తు తరాలు సంస్కృతి సాంప్రదాయాలు అందించిన వారిమవుతామన్నారు. కలియుగంలో కలిబాధలు తొలగించేందుకు భవిష్యత్తు బ్రహ్మగా ఆంజనేయుడు ఏల నున్నారని, సద్గురు రామానందం చూపిన భక్తిమార్గం అనుసరించాలన్నారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు తనయుడు వెంకటేష్, లక్కవరం హనుమాన్ పీఠం గురుస్వామి తాలుకానాయుడు, సన్నిబాబు మాష్టారు. వివిధ గ్రామాలకు చెందిన హనుమాన్ మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

### డయల్ యువర్ కమీషనర్‌కు 18 ఫిర్యాదులు

విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమీషనర్ (నెం.1800-4250-0009) కార్యక్రమానికి 18 ఫిర్యాదులు అందాయి. జివిఎంసి ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు హాజరై పలువురి నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో 1వ జోన్‌కు సంబంధించి-4, రెండవ జోన్‌కు సంబంధించి-2, 3 జోన్‌కు సంబంధించి-2, 4వ జోన్‌కు సంబంధించి-2, 5వ జోన్‌కు సంబంధించి-4, 6వ జోన్‌కు సంబంధించి-4 కాల్స్ రాగా భీమిలి అనకాపల్లి నుండి ఎటువంటి కాల్స్ అందలేదు. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి 3 రోజులలోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## ప్రభుత్వరంగ పరిశ్రమల రక్షణకై పోరాటం

- కనీసవేతనం 21వేలు అమలుకై
- జనవరి 8న జాతీయసమ్మెను విజయవంతం చేయండి.
- ఉత్సాహపూరితంగా జరిగిన విశాఖనగర మహాసభలు
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు

విశాఖపట్నం: నరేంద్రమోడీ 2వ సారి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వరంగ పరిశ్రమలు ప్రైవేటీకరించడానికి తన విధానాలను వేగవంతం చేసింది. ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కనీసవేతనం 21వేలు అమలు చేయాలన్న డిమాండ్‌తో 2020 జనవరి 8న జరుగుతున్న జాతీయ సమ్మెను కార్మికవర్గం విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. రెండవ రోజు సిఐటియు 11వ మహాసభలు సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడుతో కలిసి విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించడానికి శ్రద్దలేదు కానీ స్టీల్‌ప్లాంట్ భూములను మాత్రం 3వేల ఎకరాలు విదేశీ కంపెనీ అయిన పోస్కోకు కట్టబెట్టాలని నిర్ణయించందని విమర్శించారు. మోడీ స్వదేశీ నినాదంతో విదేశం జపం మొదలపెట్టారని విమర్శించారు.

కార్పొరేట్ల లాభాలకోసం 44 కార్మిక చట్టాలను కార్మికులకు వ్యతిరేకంగా మార్చివేస్తుందన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాల పెంచాల్సిన మోడీ ప్రభుత్వం కనీసవేతనం రోజుకు 178 రూ॥లకు మించి ఇవ్వనవసరం లేదని నిర్ణయించడంలోనే పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నారన్నది అర్ధమవుతుంది. ఇప్పటికే కార్పొరేట్ల సంస్థల అప్పులైన 2.50లక్షల కోట్ల రూపాయలు రద్దుచేయగా, మరో 2.50 లక్షల కోట్ల రూపాయలు రిజర్వుబ్యాంకుల నుండి తీసి కట్టబెట్టిందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం పెద్దఎత్తున పోరాటాలకు సిద్దంకావలన్నారు..

ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ రెండు రోజులు జరిగే మహాసభలకు 500 మంది ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. రైల్వే, రక్షణరంగం, హెచ్‌పిసిఎల్, స్టీల్‌ప్లాంట్ వంటి ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణ చర్యలు విడనాడాలని, స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించాలని, కార్మికుల చట్టాలు అమలు, ఇఎస్ఐ, పిఎఫ్, కనీసవేతనం 21వేలు అమలు చేయాలని, ఇసుక అందుబాటులోకి తెచ్చి కార్మికులకు పనులు కల్పించాలని, పనుల్లేని కారణంగా 10వేలు ఆర్ధికసహాయం చేయాలని, పోర్టు ఆధారిత గొడౌన్స్ కార్మికులకు ఉపాధిరక్షణ కల్పించాలని, స్థానికులకు 75శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని, ఇఎస్ఐ 500 పడకల హాస్పటల్ షీలానగర్‌లో నిర్మాణం చేపట్టాలని తదితర 28 డిమాండ్లను ఈ మహాసభ తీర్మానించింది.

ఈ మహాసభకు వివిధ ప్రజాసంఘాల నాయకులు హాజరై సౌహార్ద్ర సందేశాలు ఇచ్చారు.

### వర్సిటీని సందర్శించిన విదేశీ ఆచార్యులు



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలను పలువురు విదేశీ ఆచార్యులు సోమవారం సందర్శిం చారు. లండర్ ఇంపీరియల్ కళాశాల, డర్‌హామ్ యూనివర్సిటీ, పోర్చుగల్‌కు చెందిన నోవా స్కూల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన ఆచార్యులు బృందం ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావుతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం వీరు ఏయూలోని సీమెన్స్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని సందర్శించారు. రెండు విశ్వవిద్యాలయాల మధ్యన ట్విన్నింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహణ, సంయుక్త పరిశోధన, గ్లోబల్ కన్సల్టెన్సీ కార్యక్రమాలను నిర్వహించే దిశగా చర్చలు జరిపారు. కార్యక్రమంలో నోవా కళాశాల నుంచి ఆచార్య రికర్డో, డెర్‌హమ్ యూనివర్సిటీ నుంచి ఆచార్య కటే, ఇంపీరియల్ కళాశాల నుంచి ఆచార్య ఎమ్మా, క్యూఎస్ ర్యాంకింగ్స్ ప్రతినిధి మజ్‌హర్, ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు డి.లలిత భాస్కరి, కె.రమా సుధ, సి.హెచ్.వి.వి.ఎస్ భాస్కర రెడ్డి, పాల్ డగ్లస్, ఎన్.అన్నపూర్ణ, ఆర్.విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

### జోన్ 1 స్పందన కు 29 వినతులు



మధురవాడ : మహా విశాఖ జోన్ వన్ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి అర్జీదారులు వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం ఇరవై తొమ్మిది వినతులు వచ్చాయి, జోనల్ కమీషనర్ సెలవు కారణంగా అతని తరపున పట్టణ ప్రణాళిక అదనపు ప్లానింగ్ అధికారి హరిదాసు వినతులను స్వీకరించారు, ఈసందర్భంగ ఎసిపి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ విభాగానికి ఆరు,టౌన్ ప్లానింగ్ కు ఆరు,త్రాగు నీటి విభాగానికి నాలుగు,ఇంజనీరింగ్ కు నాలుగు, ప్రజారోగ్య విభాగానికి అయిదు,యుసిడి విభాగానికి నాలుగు,వచ్చాయని ఇవి సంబంధిత విభాగాల అధికారులకు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు, కార్యక్రమంలో డాక్టర్ జయరాం, ఎఇ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థి దేశభక్తిని అలవరుచుకోవాలి




సిరిపురం: స్థానిక వి‌ఎంఆర్డిఏ చిల్డ్రన్స్ ఎరీనాతో భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ సౌజన్యంతో భారత వికాస్ పరిషత్ రాష్ట్ర శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో జాతీయ దేశభక్తి బృందగాన పోటీలను ఘనంగా నిర్వహించినాము. ఈ కార్యక్రమాన్ని విఎంఆర్డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, ఆంధ్ర విశ్వకళాపరిషత్ డిపార్టుమెంట్ ఆఫ్ సిఎస్ ఎస్ఏ ఆచార్య పి.ఎస్. అవధానులు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రకృతి సోయగంతో విరాజిల్లుతున్న విశాఖలో రాష్ట్ర స్థాయిలో దేశభక్తి బృందగాన పోటీలను నిర్వహించినందుకు నిర్వాహకులను ప్రశంసించారు. తదుపరి రాష్ట్ర స్థాయి జాతీయ దేశభక్తి బృందగాన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ మీనా హాజరైనారు. అనంతరం ఆయన వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి చిన్ననాటినుంచే దేశభక్తిని కలిగివుండాలన్నారు. విద్యార్థి దశ ఎంతో విలువైనదని, దానిని వృధా చేసుకోకుండా సద్వినియోగపరచుకొని అత్యున్నతమైన శిఖరాలను అధిరోహించి ఘనకీర్తి కలిగిన విద్యార్థిగా నిలబడాలన్నారు. భారత్ వికాస్ పరిషత్ విద్యార్థుల కోసం చేపడుతున్న దేశభక్తి కార్యక్రమాలను ప్రసంగించారు. గౌరవ అతిథులుగా సిహెచ్. వాసుప్రకాష్, ఓ. నరేష్ కుమార్, బివిపి జాతీయ స్థాయి ఉపాధ్యక్షులు రమేష్ చంద్ జైన్, బివిపి దక్షిణ ప్రాంతీయ కార్యదర్శి ఎం.వి.వి.సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు పి. బాలచంద్రుడు, రాష్ట్ర కార్యదర్శి బి.మల్లికార్జున రావు, బివిపి రాష్ట్ర ఎన్వీఎస్ సి కన్వీనర్ వంకాయల సన్యాసిరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వి.రాజశేఖర్, బిమి విశాఖ నగర శాఖ అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్, కోశాధికారి పి.భాస్కరరావు, బివిపి నగర శాఖ సభ్యులు, రాష్ట్ర శాఖల ప్రతినిధులు, వివిధ జిల్లాల బివిపి అధ్యక్ష, కార్యదర్శులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. నగరానికి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు రాష్ట్రస్థాయి జాతీయ దేశభక్తి బృందగాన పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది.




## విద్యుత్ మీటర్ల రీడర్లకు నెలవారి వేతనాలు అమలు చేయాలి



మధురవాడ : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర కార్యచరణ కమిటీ పిలుపుమేరకు సోమవారం ఉదయం మధురవాడ జోన్-3 విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ అంతా కలిసి మధురవాడ ఎలక్ట్రికల్ ఆఫీసు వద్ద తమ డిమాండ్లను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం మధురవాడ ఎలక్ట్రికల్ ఆఫీసులో డి.ఇ. ప్రసాద్ ని కలిసి తమ సమస్యలను తెలుపుతూ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, యాజమాన్యం నేరుగా వేతనాలు చెల్లించాలని, పీస్ రేట్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతనం అమలు చెయ్యాలని, ఈ. పి. డి.సి . ఎల్ పరిధిలో కుదించిన పనిదినాల ఉత్తర్వులను రద్దు చేయాలి. పీఎఫ్ ఈఎస్ఐ వంటి సదుపాయాలు అమలు చెయ్యాలని, ఉద్యోగ భద్రత కై ఖాళీగా ఉన్న షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులలో హర్హత గల మీటర్ రీడర్లకు ప్రాధాన్యత కల్పించాలని కోరుతూవినతి అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సతీష్, సూర్రాజు, సభ్యులు పాతిన గోవింద్, పాతిన నరేష్, వెంకటప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## గోప్యతకు రక్షణేది?

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పౌరుల గోప్యతా హక్కును హరించే ప్రమాదం ఉందనే భయాందోళనలు మరోసారి ధ్రువపడ్డాయి. సెల్‌ఫోన్లను ఆధారంగా చేసుకొని కొందరు ప్రముఖ పౌరుల వివరాలన్నీ పలుదేశాల్లో సేకరించారనేది బయటపడ్డది. మనదేశంలోని పాత్రికేయులు, ఉద్యమకారులపై నిఘా సాగిందనేది కూడా దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. ఇజ్రాయెల్ సంస్థ ఎన్‌ఎస్‌ఓ రూపొందించిన నిఘా సాఫ్ట్‌వేర్ (స్పైవేర్) పెగాసస్ ద్వారా వాట్సప్‌ను ఆధారంగా చేసుకొని వివిధ దేశాలలోని కొందరు దౌత్యవేత్తలు తదితరుల గోప్యతను హరించారనేది వెల్లడైంది. నాలుగు ఖండాల్లో ఇరువై దేశాల్లోని పధ్నాలుగు వందల ఫోన్లపై గత ఏప్రిల్, మే నెలల్లో నిఘా వేశారని తెలిసింది. ఈ విషయం బయటకు పొక్కడంతో వాట్సప్ మాతృ సంస్థయైన ఫేస్‌బుక్ స్పైవేర్‌ను అమ్ముకుంటున్న ఎన్‌ఎస్‌ఓపై అమెరికా కోర్టులో ఫిర్యాదు చేసింది. మన దేశ పౌరులపై కూడా నిఘా వేశారనేది బయటకు రావడంతో కేంద్ర ప్రభుత్వం కూడా తమ వంతుగా వాట్సప్‌ను వివరణ కోరింది. తమ వినియోగదారుల గోప్యతను కాపాడే బాధ్యత వాట్సప్‌పై ఉన్నది. ప్రభుత్వం పౌరుల గోప్యతను పరిరక్షించడానికి కట్టుబడి ఉన్నదని కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్‌ఎస్‌ఓ తమ స్పైవేర్‌ను వివిధ దేశాల ప్రభుత్వాలకు, గూఢచార సంస్థలకు అమ్ముకుంటుందే తప్ప, పౌరులపై నిఘా వేయవలసిన అవసరం ఆ సంస్థకు లేదు. తాము ప్రభుత్వాలకు, గూఢచార సంస్థలకు మాత్రమే ఈ స్పైవేర్‌ను అమ్ముతామని ఎన్‌ఎస్‌ఓ స్పష్టంగా చెబుతున్నది. ఏయే ప్రభుత్వాలు ఎం దుకు నిఘా వేశాయనే సందేహం తీరవలసి ఉన్నది. దీనికి తోడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా గోప్యతను హరించడాన్ని నిరోధించడం ఎట్లా అనే చర్చ కూడా మళ్ళా మొదలైంది. ఇజ్రాయెల్ సంస్థ ఎన్‌ఎస్‌ఓ రూపొందించిన స్పైవేర్-పెగాసస్ అత్యాధునికమైనది. ఏదైనా ఒక ఫోన్ నెంబర్‌ను ఎంచుకొని ఆ వ్యక్తిపై నిఘా పెట్టడం అత్యంత సులభం. వాట్సప్ ద్వారా ఆ ఎంచుకున్న ఫోన్ నెంబరుకు మిస్డ్ వీడియో కాల్ పంపితే చాలు అనుసంధానం ఏర్పడుతుంది. ఈ లింక్ ద్వారా ఆ ఫోన్‌లో స్పైవేర్ తిష్టవేసుకుంటుంది. ఆ ఫోన్ ద్వారా ఆ వినియోగదారుడి పాస్‌వర్డ్లు, కాంటాక్ట్లు, టెక్స్ట్ మెసేజెస్, క్యాలెండర్ ఇన్‌ఫో, వాయిస్ కాల్స్ మొదలైనవన్నీ సేకరించుకోవచ్చు. ఫోన్ కెమెరాను కూడా అదుపులోకి తెచ్చుకొని ఆ పరిసరాలను చూడవచ్చు. జీపీఎస్ ద్వారా ఎక్కడ ఉన్నదీ తెలిసిపోతుంది. ఫోన్ వినియోగదారుల కదలికలు, సంభాషణ లు అన్నింటిపై నిఘా పెట్టవచ్చు. ఈ సాఫ్ట్‌వేర్ నిఘా పెట్టిన జాడలేవీ లేకుండా చేస్తుంది. సౌదీ అరేబియాలో యువరాజు నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తున్న ప్రముఖ పాత్రికేయుడు ఖషోగ్గిపై ఆ దేశ ప్రభుత్వం ఈ పెగాసస్ ద్వారానే నిఘా వేసింది. ఖషోగ్గి సంభాషణలు, కదలికలు తెలుసుకొని అతడిని ఘోరంగా ముక్కలుగా నరికి చంపించింది. ఈ హత్యపై తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో ఎన్‌ఎస్‌ఓ తమ స్పైవేర్‌ను సౌదీ ప్రభుత్వం వాడుకోకుండా రద్దు చేశామని ప్రకటించింది. అమెరికాతో సహా పలుదేశాల ప్రభుత్వాలు పౌరులపై నిఘా వేయడానికి వివిధ రకాల అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటున్నాయి. అమెరికాలోని ఉటాలో అతి పెద్ద సాంకేతిక నిఘా సంస్థ ఏర్పాటుకు నిర్ణయించినప్పుడే విమర్శలు వచ్చాయి. పౌరులు ఏవైనా వస్తువులు కొని రసీదు తీసుకున్నా, పార్కింగ్ స్థలంలో వాహనం నిలిపివేసినా, నెట్ వాడుకున్నా ప్రతి కదిలిక నమోదు అవుతుంది. ఇంతగా పౌరుల ప్రతి కదలిక నమోదు కావడం నిరంకుశ లక్షణమనే ఆందోళన వ్యక్తమైంది. ఇంతకూ ఈ నిఘా ఎవరు పెట్టారనేది ఇప్పటికీ జవాబు దొరుకని ప్రశ్న. సెల్‌ఫోన్లపై నిఘా పెట్టాలంటే ఎన్‌ఎస్‌ఓ సంస్థకు భారీ ఎత్తున సొమ్ము చెల్లించి సాంకేతిక పరిజ్ఞానాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ భారీ మొత్తం సాధారణ వ్యక్తులు చెల్లించడం జరిగే పనికాదు. హక్కుల ఉద్యమకారులపై, పాత్రికేయులపై నిఘా పెట్టవలసిన అవసరం ప్రభుత్వాలకు ఉంటుంది కానీ ప్రైవేట్ సంస్థలకు ఉండదు. ఇజ్రాయెల్, అమెరికా గూఢచార సంస్థల మధ్య ఉన్న సోదర బంధం తెలిసిందే. ఈ సంస్థలే కనుక ప్రపంచవ్యాప్తంగా ఈ గూఢచర్యానికి పాల్పడితే మన పౌరులపై నిఘా పెట్టినందుకు మన దేశం తీవ్రంగా పరిగణించాలె. మన దేశ పౌరులపై నిఘా కోసం స్పైవేర్‌ను ఉపయోగించింది మోదీ ప్రభుత్వమే అనేది కాంగ్రెస్ పార్టీ ఆరోపణ. బీజేపీ ప్రభుత్వం గోప్యతా హక్కును వ్యతిరేకించిందనీ, సుప్రీం కోర్టు అడ్డుకు నే వరకు కోట్లాది రూపాయలతో నిఘా వ్యవస్థను నిర్మించిందనీ కాంగ్రెస్ పార్టీ గుర్తు చేస్తున్నది. ఈ ఆరోపణలు ఎంతవరకు వాస్తవమనే చర్చ ఎట్లా ఉన్నా సాంకేతిక పరిజ్ఞానం అంతకంతకూ అధునాతనంగా మారుతున్న తరుణంలో గోప్యతను కాపాడటానికి తదనుగుణంగా చట్టాలు రూపొందించుకోవడం అవసరం. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డేటా పరిరక్షణ చట్టం కూడా ఈ నిఘాలను అరికట్టేరీతిలో లేదనే ఆందోళన వ్యక్తమవుతున్నది.

## శివనామస్మరణతో... మారుమ్రోగిన శివాలయాలు



గాజువాక : కార్తీకమాసం తొలి సోమవారం కావడంతో పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న అన్ని శివక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. దీనిలో భాగంగా గాజువాక సనత్ నగర్ లో కొలువైఉన్న శ్రీ ఉమారామలిం గేశ్వర స్వామి ఆలయంలో కార్తిక మాస పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలి సోమవారం కావడంతో వేకువజా మునుండె ఆలయం వద్ద స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరేరు . ఆలయ ప్రధానార్చకులు బంగారు విష్ణు శర్మ , అయ్యప్ప శర్మ అధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు , పంచామృతాభిషేకాలు , క్షిరాభిషేకాలు , పళ్లరసాలు , సుగంధద్రవ్యలతో అభిషేకాలు , ఉది అభిషేకాలు నిర్వహించారు .ఈ సంధర్బంగా ప్రధానార్చకులు మాట్లాడుతూ కార్తీకమాసం పురష్కరించుకుని మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు అతివైభవంగా నిర్వహించటం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులందరు పాల్గొని స్వామివారి అశీసులు పొందాలని కోరారు . ఆలయానికి వచ్చే భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులను ఏర్పటు చేశామని తెలిపారు .ఈ అర్యక్రమంలో ఆలయదర్మకర్త దిండు అప్పారావు , ఆలయకమిటీ భూమి తిరుపతిరావు , గొడబ రాంబాబు , ఎస్ రాంబాబు తదితరులు పాల్గున్నారు .

## లెనిన్ వస్త్ర షోరూమ్ ప్రారంభం



విశాఖపట్నం : ప్రముఖ వస్త్ర, దుస్తుల కంపెనీ కాకతీయ ఫెబరిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్రాంచైజ్ సీతమ్మధారలో ప్రారంభ మైంది. ఉత్తర టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. అనం తరం షోరూమ్ లో వస్త్రాలను తిలకిం చారు.

ఈ సందర్భంగా షోరూమ్ మేనేజర్ జె.మధు మాట్లాడుతూ విశాఖలో మొదటి సారిగా మల్టీ బ్రాండ్‌ను అందించే లెనిన్ వస్త్ర షోరూమ్‌ను ఇక్కడి వినియోగదారులకు అందించేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. అన్ని వర్గాల వారికి నచ్చే విధంగా వివిధ రకాల వస్త్రాలు అందుబాటులో ఉంచామన్నారు.

ప్రారంభోత్సవం సందర్భంగా వారం రోజులు పాటు కొనుగోళ్లపై 10శాతం రాయితీ అంది స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ తిరుపతి రావు, శ్రీకాంత్, విజయ్, కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్ పిఇటి పవిత్రకు ఘన సన్మానం



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న పిఇటి పవిత్ర సూర్యకళ ఫిజికల్ డైరెక్టర్‌గా పదోన్నతిపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డి.పోలవరానికి బదిలీ పై వెళుతున్న సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డి,రవి మాష్టారు, శర్మ మరియు తోటి ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు, విద్యార్ధిని, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డి మాట్లా డుతూ పిఇటి పవిత్ర సూర్యకళ గారు మరిన్ని పదోన్నతులు పొందాలని, పిల్లల అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పధకానికి రూ.2 లక్షల విరాళాలు



అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నథాన పథకానికి వేరు వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు దాతలు చెరో లక్ష రూపాయలు చొప్పున విరాళంగా కాకినాడకు చెందిన పట్నాల.నాగ వెంకట సత్యనారాయణ రూ.1,00,116/-,విశాఖపట్నంకు చెందిన బెజవాడ.రాజగోపాల్ రూ.1,00,116/- ల చెక్కుల రూపంలో ఆదివారం దేవస్థానం ఏఈవో ప్రసాద్ కు అందజేశారు.ఈ సందర్భంగా దాతలను ఏఈవో ప్రసాద్ అభినందించారు.

## సమకాలీన కవి సమయం

### 'సెల్లు గోల'

అదే పనిగా వాగుతుంది నా సెల్లు  
మాట్లాడేది మాత్రం సొల్లు  
వాడతాను టాక్ టైము పుల్లు  
భారీగా వస్తుంది నెలసరి బిల్లు  
దానిని చూస్తే తూలుతుంది ఒళ్ళు  
దానిని చూసి ఫ్రెండ్స్ పడతారు కుళ్ళు  
పడుతుంది జేబుకు చిల్లు  
వదిలేసాను ఉద్యోగం మిల్లు  
అందుకే రాబడి మాత్రం నిల్లు  
రోజూ నాన్న తీసుకుంటాడు క్లాసు  
తిట్లన్నీ ఊర మాసు  
ఇవేమి బాధలు దాసూ

... రచయిత  
సి.ప్రతాప్

## పంచాంగం

| మాసం : కార్తీక శుద్ధ : తిథి : నవమి పూర్తి; ధనిష్ట పూర్తి; ఉ.వ.9.49ల 11.33. | మంగళవారం 05-11-2019 |
|---|---|

**మేషం** : ప్రయత్నించిన కార్యములు సఫలము, మనస్సు ప్రశాంతముగా యుండును. కొంతవరకు శుభములే జరుగును. విందు వినోదములలో పాల్గొం టారు. కుటుంబ కలహములు తొలగిపోవును. తీర్థయాత్ర ఫలప్రాప్తి కలుగును.

**వృషభం** : కుటుంబ ఖర్చులు అధికము. శతృమూలకంగా ఇబ్బందు లుండును. ఆరోగ్యం జాగ్రత్త. ఊహించనవి మీకు ఎదురగును. పట్టు దలతో మీరు మీ పనులు పూర్తి చేస్తారు. ధనం అవసరాలకు అందును.

**మిథునం** : కోర్టు వ్యవహారముల యందు విజయం. ఆర్థిక లావాదేవీలు చేస్తారు. ఉద్యోగులకు వృత్తిరీత్యా లాభం. నిరుద్యోగులకు ఉద్యోగి ప్రయత్నం వలన జయం. క్రయ విక్రయములు చేస్తారు. ఆర్థికంగా లాభం కలుగును.

**కర్కాటకం** : స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు.

**సింహం** : ఫైనాన్సు రంగమందు ఉన్నవారికి చాలా యోగం. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. మొండి బాకీలు కూడా వసూలు అగును. ప్రేమ వ్యవహారములు పరిష్కారమగును. నిరుద్యోగులకు మంచి జరుగును.

**కన్య** :పెద్దలతో పరిచయాలు పెరుగును. వ్యాపార లావాదేవీలు బాగుండి ధనలాభం కలుగును. శుభ కార్యములు కలసివచ్చును. శుభవార్తలు వింటారు. కుటుంబ వ్యక్తులతో సంతోషంగా గడుపుతారు.

**తుల** : విద్యార్థులకు చదువుతో పాటు ఇతరత్రా ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఇతరులకు వాహనం ఇచ్చేటపుడు లౌక్యం పాటించండి. దైవ, పుణ్య కార్యక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు. నిరుద్యోగులు వచ్చిన అవకాశా లను చేజార్చుకుంటారు.

**వృశ్చికం** : భూ సంబంధ వ్యవహారము యందు మధ్యవర్తిత్వం జరిపి సమస్యలు పరిష్కారం చేయుదురు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది.

**ధనుస్సు** : ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతరత్రా చికాకులు అధికమవుతాయి. కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు.

**మకరం** : ప్రయాణముల యందు జాగ్రత్త. విలువైన వస్తువులు పొగొట్టుకునుట, స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం. చిరు వ్యాపారులకు చికాకులు తప్పవు. బంధువుల రాకపోకలు అధికమవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం** : మిత్రుల ద్వారా సహాయ సహకారం, కార్యజయం, పాతబాకీలు వసూలు అగుట, ఖర్చులు అధికం. ఆర్థికంగా లాభం. నూతన పరిచయాలు పెరుగును. కొత్త పనులకు శ్రీకారం. ఆనందంగా వుంటారు. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్యలెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు.

**మీనం** :ధనదాయం బాగుండును. కోర్టు వ్యవహార పనులు తేలవచ్చును. అన్ని రంగముల వారికి లాభదాయకం. నిరుద్యోగులకు స్థిరత్వం. అభివృద్ధి పనులు చేస్తారు. కీర్తి, గౌరవము పొందుతారు. ఆర్థిక సమస్యలు పరిష్కా రమవుతాయి. లావాదేవీలు అనుకూలించును. ఖర్చులు అదుపు కోకపోగా మరింత ధనవ్యయం అవుతుంది.

## కార్తీక మాసములో శ్రీకృష్ణభగవానుని ఆరాధన



వైదిక చంద్రమాసంలో కార్తీక మాసము అత్యంత పవిత్రమైనది. సాధారణంగా ఆంగ్ల కాలమాన ప్రకారం అక్టోబర్ లేదా నవంబర్ మాసాలలో కార్తీక మాసం వస్తుంది.

శ్రీకృష్ణుడు ఈ విధంగా చెప్పెను 'అన్ని మొక్కలలో పవిత్ర తులసి మొక్క అంటే నాకు చాలా ప్రియమైనది. అన్ని నెలల్లో కార్తీకమాసము ప్రియమైనది. తీర్థ స్థలాల్లో ద్వారకా మిక్కిలి ప్రియమైనది. మరియు అన్ని రోజులలో ఏకాదశి మిక్కిలి ప్రియమైనది'. (పద్మ పురాణము, ఉత్తరకాండ 112.3)

ఏవిధంగా అన్ని యుగాలలో సత్యయుగము ఉన్నతమైనదో, శాస్త్రాలన్నింట వేదాలు ఉత్తమమైనవో, నదులన్నింట గంగానది ఉత్తమమైనదో, అదేవిధంగా మాసాలన్నింటిలో కార్తీకమాసము ఉత్తమమైనది మరియు శ్రీ కృష్ణునికి ప్రీతికరమైనది.(స్కంద పురాణము)

అన్ని పుణ్య నదులలో స్నానం చేయుట మరియు సంపదను దానము చేయుట వల్ల వచ్చే ఫలము కంటే కార్తీక వ్రతము చేయుటవల్ల కలిగే ఫలితము కోటి రెట్లు ఎక్కువ.

కార్తీకమాసానికి మరో పేరు దామోదరమాసం. దామోదర అనునది శ్రీకృష్ణుని మరొక నాము. దామ అంటే తాడు. మరియు ఉదర అంటే పొట్ట. 5000 సంవత్సరాల క్రితం అల్లరి చేస్తూ, వెన్నను దొంగలించి కోతులకు పంచిపెడుతున్న బాలకృష్ణుడిని శిక్షించతలచి యశోదమాత అతనిని ఒక చెక్కరోలుకి కట్టివేస్తుంది. ఈ కట్టి వేసే లీలకు గొప్ప ప్రాధాన్యత ఉంది. దేవాది దేవుడైన శ్రీ కృష్ణుడిని సాధువులు మరియు సమస్త దేవతలు గొప్ప భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. గొప్ప యోగులు, సాధువులు కొన్ని వేల సంవత్సరాల కఠినమైన తపస్సు చేసినప్పటికి ఆయన దర్శనభాగ్యం కలగదు. కాని అదే భగవంతుడు యశోదమాత ప్రేమకు లొంగిపోయి తనకు తానుగా తాడుతో కట్టి పడవేయటానికి అంగీకరిస్తాడు. ఈ విధంగా తనను ఆకట్టుకోవాలంటే కేవలం భక్తితో తప్ప జ్ఞానం మరియు తపస్యల వలన కుదరదని శ్రీకృష్ణుడు నిరూపించెను. ఈ (వృత్తాంతము) లీల కార్తీక మాసములో జరిగినది. దీనిని పురస్కరించుకొని శ్రీ కృష్ణుని భక్తులు దామోదర లేక కార్తీక వ్రతాన్ని ఆచరించి శుద్ధమైన కృష్ణ ప్రేమను కోరుకుంటారు.

**ఈ వ్రతము నియమాలు:**

ప్రతిరోజు శ్రీకృష్ణుని ఆలయాన్ని సందర్శించాలి శ్రీకృష్ణ ద్వైపాయన వ్యాసమహర్షి రచించిన పద్మ పురాణములోని దామోదర అష్టకాన్ని ప్రతిరోజు పాడాలి. నెయ్యి దీపంతో శ్రీకృష్ణుని ఆరాధించుట కార్తీకమాసంలో అత్యంత ముఖ్యమైనది. శాస్త్రాలలో ఈ విధంగా చెప్పబడింది 'అన్ని బహుమానాలలో, కృష్ణునికి నెయ్యిదీప బహుమానం కార్తీకమాసంలో ఉత్తమమైనది. దీనికి సమానమైన బహుమానం మరొకటి లేదు'. 'వరైతే శ్రీహరి ఆలయంలో కార్తీకమాసంలో కొద్దిసేపైన దీపారాధన చేస్తారో అతను అనేక కల్పముల (ఒక కల్పము అనగా 1000 యుగాలు) పాప ఫలితము నుంచి విముక్తి పొందుతాడు', కార్తీక వ్రతాన్ని గురించి అన్ని పురాణాలో విశిష్టంగా చెప్పబడింది. ఈ వైభవాన్ని గుర్తించి భక్తులందరూ భగవంతుని సంతృప్తి కొరకు మరియు శాశ్వత శ్రేయస్సు ఆశిస్తూ కార్తీక వ్రతాన్ని ఘనంగా ఆచరిస్తారు. ఇదే నెలలో గోవర్ధన పూజ, రాసలీల, దీపావళి మొదలగు అనేక ప్రాశస్త్యమైన శ్రీకృష్ణ లీలలు జరిగినవి.ఈ సంవత్సరం దామోదర కార్తీకమాసము అక్టోబర్ 27నుండి ప్రారంభమై నవంబరు 25న ముగుస్తుంది.



వైఎస్‌ఆర్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని కలిసి దుశ్శాలువతో సత్కరించిన అక్కినేని ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుడు రాము యాదవ్

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

**LOSS OF PASSPORT**

I, KARBAR BHARGAVI, W/o.Mohammed Akram Basha, Residing at D.No.19-27-48, Gandhi nagar, Vuda Colony, Vinayakanagar, Visakhapatnam- AP. Hereby declare that my original Passport No.H0895759, Issued on 1st Oct, 2008 by passport Office, Hyderabad, Valid upto:30th Sept, 2018, while she was travelling from Gopalreddy Nagar to Pedagantyada, Visakhapatnam by motor cycle for taking photostat copies, I tried my level to trace, but in vain, if any one found, Please contact phone No:

**7382086669**

## రూ. 10 కోట్లతో 90 సచివాలయ భవనాలు

కోటవురట్ల : పాయకరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో రూ.10 కోట్లతో 90 సచివాలయ భవనాన్ని నిర్మించనున్నట్లు డీఈఈ తెలిపారు.

ఆయన మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మించనున్న కమ్యూనిటీ భవనం స్థలాన్ని పరిశీలించారు.

## అనుమానాస్పద గిరిజన మహిళ మృతి



అరకు వెళ్ళే రోడ్డులో గల కాఫీ తోట వద్ద గిరిజన స్త్రీ మృతదేహం

అనంతగిరి : అరకు విశాఖ రాహదారి కాఫీతోట సమీపంలో గిరిజన మహిళ మృతదేహం వికటజీవిగా కనిపించడంతో సోమ వారం ఉదయం గమనించిన స్థానికులు విషయం పోలీసులకు చేరవేశారు. అరకు సిఐ అనంతగిరి. స్టేషన్ హౌస్ ఆఫీసర్, సుధాకర్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా మృతదేహంతో పాటు కఙ్జ సంచి దొరికింది. కర సంచిలో ఆమె ఆధార్‌కార్డు దొరకడంతో చనిపోయినామె ఆధార్‌కార్డును బట్టి మరియు స్థానికుల సమాచారాన్ని బట్టి బొర్రా పెద్దూరుకు చెందిన బిమిడి పార్వతీగా అను మనిస్తున్నట్లు సమాచారం అయితే ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## స్పందన కార్యక్రమంలో 5 అర్జీలు



పెద్దాపురం : సోమవారం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు.వీటిలో శబ్ద కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని ఒకటి,ఆక్రమణకు గురైన స్థలాన్ని తిరిగి ఇప్పించమని ఒకటి,పంట పొలాన్ని రిసర్వే చేయించమని ఒకటి, ఆక్రమించుకున్న స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఇళ్ల స్థలాలు ఇప్పించమని ఒకటి,ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణ నుండి రక్షించమని ఒకటి అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎల్ పిఎల్ఓ నరసింగరావు, ఏఎన్గబ్ల్యూట గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు బాలిక మృతి



భీమునిపట్నం: భీమిలి మండలం నెరేళ్ళవలస గ్రామం వాంబే కాలనీ లో నివాసం ఉంటున్న దుక్క అప్పలనాయుడు కుమార్తె దుక్క పూజిత(8) నిద్రిస్తుండగా ఆదివారం తెల్ల వారు జామున పాము ఇంట్లోకి ప్రవేశించి కాటు వేసింది. చిన్నారి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో కుటుంబీకులు వెంటనే హుటాహుటిన తగరపువలస లో ప్రయివేటు ఆసుపత్రికి తీసుకువెళ్ల గా అప్పటికే మృతి చెందినది.పూజిత స్థానిక పాఠశాలలో 4వ తరగతి చదువుతుంది. కళ్ళ ముందు కూతురు పాము కాటుకు బలవ్వడంతో కుటుంబీకులు శోక సంద్రంలో ఉన్నారు. మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించి కేసు దర్యాప్తుచేస్తున్నామని భీమిలీ ఎస్ ఐ రాంబాబు చెప్పారు.

## సోమేశ్వరస్వామిని దర్శించుకున్న బట్టు



పరవాడ : జివియంసి 55వ వార్డు పరిదిఅప్పికొండలోగల శ్రీశ్రీశ్రీ సోమేశ్వరస్వామిని యాభైఐదోవ వార్డు వైసిపిఅద్యక్షులు బట్టు సన్యాశిరావు దర్శించుకోని ప్రత్యేకపూజలు చేసారు. భక్తులు అందరూ వేకువజామునుండి స్వామివారిని దర్శించుకోని పూజలుచేసారు. భక్తులుతోఅలయం కిక్కరించుకుపోయింది. అనంతరము మద్యహ్నాం బారీఅన్నసమారాదన్ను ఏర్పాటు చేసారు. ఈఅన్నసమారాధనకు భక్తులు వద్దనుండి విశేషస్పందన లభించింది. భక్తులు అందరూ ఈఅన్నసమారాధనలో పోల్గోనీ ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఈ నెల 10న నెమలిచెట్టు పత్రితో అమ్మవారికి అధివాసము



విశాఖపట్నం : యాతపాలెం గ్రామం ఆరిపాక పంచాయితీ సబ్బవరం మండలం, విశాఖ జిల్లాలో గల భువనేశ్వరి దేవి ఆరాధనా పీఠంలో ఈనెల 10న నెమలిచెట్టు పత్రితో భువనేశ్వరి దేవి అమ్మవారికి అదివాసం మహోత్సవాన్ని నిర్వహించనున్నట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు ఓంకార్ ఋషి తెలిపారు. అమ్మవారికి యధావిధిగా మంగళస్నానం, దివ్య పంచామృతాలతో పాలు తదితర కర్పూరాది సుగంధి గంగాదాదులతో చేయించి శుద్ధి చేసి అలంకరిస్తామన్నారు. ఈ నెమలి పత్రిని దాని గింజలు గాని, వేరు గాని, నిమ్మకాయ రసంతో కలిపి తాగితే గజ్జి, దురదలు హరిస్తాయని తెలిపారు. అంతేకాకుండా బోదకాలుకు నెమలిపత్రి ఆకురసం పూసినచో బోదకాలు తగ్గుతుందన్నారు. మసూచికం తేనె, ఉసిరికాయ రసంలో కలిసి తాగితే మసూచికం తగ్గుతుందన్నారు.

పూజకు వచ్చే భక్తులు చీర జాకెట్టు పసుపు కుంకుమలు తీసుకొని వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి...

అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఓంకార ఋషి కోరారు.

## అప్పన్నను దర్శించుకున్న మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సింహాచలం : సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహ లక్ష్మీనా రసింహ స్వామివారిని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు సోమవరం దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి అలయ ఈఓ ఎం వేంకటేశ్వర రావు మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా, అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వా నం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ సహయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు. వీరి వెంట 72వ వార్డు వైసీపీ నాయకులు కొలుసు ఈశ్వరరావు గంట్ల కిరణ్ బాబు కర్రి సత్తిబాబు లంక సత్తిబాబు దాసరి కనకరాజు, నక్కా ఆనంద్ శ్రీనివాస్‌వర్మ, నందకిషోర్ మంథా కాళిబాబు ఇతర వైసీపీ నాయకులు అయన వెంట పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం

### ముఖ్య అతిధులుగా ఎంపీ, ఎమ్మెల్యే హాజరు



పరవాడ : మండలకేంద్రమైనపరవాడలోగల బంకుల దిబ్బ వీధిలో శ్రీహరి సేవా సంస్థ (పరవాడ విభాగం) మరియు వైయస్సార్సీపి రాష్ట్ర సి.ఈ.సి.సభ్యులు శ్రీ పైల శ్రీనివాసరావు వెంకట పద్మలక్ష్మి దంపతులు వారి ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం సర్వాంగ సుందరంగా ఎర్పాటు చేసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంఘవైభవంగా జరిగింది.వైసిపి మండలపార్టిఅద్యక్షుడు సిరపురపు అప్పల నాయుడు పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమానికిముఖ్య అతిధిలుగా పాల్గొన్న ప్రియతమ పెందుర్తి శాసనసభ్యులు శ్రీ అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఈకార్యక్రమంలో వైయస్సార్సీపి పరవాడ మండలం ఇన్ చార్జ్ శ్రీ అన్నంరెడ్డి అజయ్ రాజ్ , జిల్లా ప్రదాన కార్యదర్శి శ్రీ చుక్క రామునాయుడు , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపూడి భగవాన్ జయరామ్, వేగి దివాకర్, పి.ఎస్. రాజు,చల్లా కనకారావు, గెడ్డం ఉమా, నదియా, రొంగలి కారు నాయుడు (ఆంధ్రభూమి), బండారు రామారావు,పైల పోతు నాయుడు, జూనియర్ అప్పలనాయుడు, వెన్నెల సన్యాసింావు, పైల హరీష్, బురద రాజు, చుక్కరవికుమార్ , పైలనరేష్ ,గొర్లి గోపాలకృష్ణ , చేపల మసేను, సురాడ ముత్యాలరావు, వెన్నెల నరసింహారావు, కూంద్రపు సీతారామయ్య, కోన రామారావు, పైల పైడం నాయుడు, బొద్దపు చిన్నారావు, ఈరుగుల లక్ష్మీప్రసాద్, మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు, నాయుకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు.

## అనాథ పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ



భీమునిపట్నం: పుట్టినరోజు సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ బాలల సంరక్షణ పిల్లలకు స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేశారనీ వుయ్ కేర్ యు సంస్థ ప్రతనిది వెంపాడ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

సి.పి.ఎఫ్ రొయ్యల కంపెనీ మేనేజర్ సి.హెచ్ ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా వారి స్టాప్ మన కుటుం బం చారిటబుల్ ట్రస్ట్ బోర్డ్ సంరక్షణ కేంద్రం పిల్లలకు స్కూల్ బ్యాగ్ లు, నిత్యావసర వస్తువులు అంద జేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల అవసరాలకు అనుగుణంగా సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపేంద్ర, కుటుంబ సభ్యులు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కన్నబాబును పరామర్శించిన టీడీపీ కార్యకర్తలు



ఎస్.రాయవరం : రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామ సీనియర్ తెలుగుదేశం పార్టీనాయుకులు ఎక్స్ ఎంపీటీసీ జల్లూరి చంద్రరావు, ప్రముఖ జిల్లా కోర్టు న్యాయవాది జె.సి.రామకృష్ణ, ఎస్సీ కాలనీ గ్రామపెద్దలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జల్లూరి వెంకట స్వామి, చాపలరాము, బోల్లం భారతి, లోవరాజు, శ్రీను, ఊపారాజులు కలిసి యల మంచిలి నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే యు.వి. రమణ మూర్తిరాజు(కన్నబాబు) గత కొన్ని రోజులు నుండి అనారోగ్యంతో బాధపడు తున్నందున ఆయనకు పరామర్శించడానికి ఎమ్మెల్యే నివాసం వద్దకు వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

## వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

నాతవరం : నాతవరం మండలంలో ఎనిమిది గ్రామ పంచాయతీలో గ్రామ వాలంటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని నాతవరం ఎంపీడీవో ఎల్.యాదగిరీశ్వరరావు తెలిపారు. ఈ ఎనిమిది పంచాయతీల్లో కులాల వారిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఈ అవకాశాన్ని ఎనిమిది పంచాయతీల్లో ఉన్న యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదే విదంగా 2019-2020 సంవత్సరం గాను ఎస్సీ, బిసి, ఓసి, మైనార్టీ కార్పొరేషన్‌కు ఈనెల 30 వరకు రాష్ట్ర ప్రభుత్వం గడువు పెంచిందని ఆయన తెలిపారు.

ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న లబ్ధిదారులు అందరూ రుణముల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు.

## పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేసిన బొర్రా పూలుగుడ గిరిజనులు

అనంతగిరి : మండలంలోని బొర్ర పంచాయతీలగల బొర్రా పూలు గుడ గ్రామంలో నివసించే గిరిజనుల కు పిటీజి కులంనకు చెందినవారు ఉంటున్నారు. ఇంతవరకు వీరికి వీరు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని చాలా సార్లు అధికారులకు వినతి పత్రం లు ఇచ్చినా ప్రయోజనం లేదని గిరిజన ప్రజలు వాపోతున్నారు. పట్టాలు ఇవ్వాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వారికి వినతిపత్రం. ఇచ్చామని ఇప్పటి కైనా పట్టాలు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. అనంతగిరి మండలం బొర్రా పంచాయతీ పూలుగుడా గ్రామానికి చెందిన గిరిజన ప్రజలు ఎన్నో సార్లు మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు చేసినప్పటికీ పట్టాలు ఇచ్చి యుండలేదని, మాకు న్యాయము చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ విశాఖపట్నం వారికి వినతి పత్రం సమర్పించామని తెలిపారు. పట్టాలు కోసం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చిన గిరిజన ప్రజలు...

1.సమర్ధి. భీమల్ల / అర్జున్, 2.మజ్జి.నర్సమ్మ./కృష్ణ, 3.పాంగి. చంద్రమ్మ/రాజు, 4.పాంగి. కళ్యాణి/ప్రసాద్, 5.పాంగి. రాధ/అప్పన్న, 6.సమర్ధి. ముత్యాలమ్మ/అప్పలరాజు, 7.సమర్ధి. గోపాలరావు /భీమన్న, 8.పాంగి. రాధ/వెంకట్రావు, 9.సమర్ధి. పార్వతి/దోన్ను 10.కిల్లో రాము/మొస్య, 11.పాంగి. పొత్తి/అప్పన్న, 12.కొర్ర పీడితల్లి/మలేశ్వరావు, 13.సమర్ధి. ధనలక్ష్మి/కోటేశ్వరవు, 14.జర్ర. ముత్యాలమ్మ/రాజు, 15.సమర్ధి. చంపవతి/కన్నయ్య, 16.సమర్ధి. పద్మ/అప్పలరాజు, 17.ఒంగెలి. జమున్న/సింహాద్రి, 18.ఒంగెలి. జానకి/జగన్నాథం, 19.ఒంగెలి. అప్పలమ్మ/త్రినాద్, 20.ఒంగెలి. కుమారీ/నాగేశ్వరావు, 21.సమర్ధి. అప్పన్న/భీమన్న, 22.కీల్లో. మోనిమ్మ/అప్పలస్వామి, 23.ఒంగెలి. సుమిత్రా/మధు, 24.సొంట్టరీ. రంభ/అప్పలనాయుడు, 25.నొంగెలి. పార్వతీ/ఆనందరావు. 26.కొర్ర. శాంతి/కన్నయ్య.

## శివాలయాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు

చీడికాడ : కార్తీకమాసం తొలి సోమవారం కావడంతో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

## హెరిటేజ్ డెయిరీ స్టీల్ క్యాన్లు పంపిణీ

చీడికాడ : హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేసే ప్రతి రైతుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని ఏరియా మేనేజర్ ఆర్‌వై. నాయుడు అన్నారు. సోమవారం రాజాంలో స్థానిక సభ్య రైతులకు ప్రోత్సాహకంగా స్టీల్ క్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్‌కి పాలు సరఫరా చేసే రైతులకు ప్రమాద బీమా, సాధారణ బీమా, సబ్సీడీపై పశు దాణా సరఫరా, పశువులకు ఉచిత వైద్యం, బీమా ప్రతి ఏటా రైతులకు 10శాతం బోనస్ వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన పాలను సరఫరా చేసే సంక్షేమ పథకాలు పొందాలని రైతులను సూచిం చారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ సుంకర వరహాలబాబు, సూరిబాబు, జి.సూర్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జోన్-4 స్పందనకు 17 వినతులు



విశాఖపట్నం: జోన్-4 కార్యాలయంలొ సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి అర్జీదారులు వినతిపత్రాలు సమర్పించారు. ఉన్న వార్డులలో పలు సమస్యలపై జోనల్ కమిషనర్ పి.సింహాచలంనకు వినతిపత్రం అందించారు. వార్డుల్లో పలు సమస్యలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## జివిఎంసి స్పందనకు 163 ఫిర్యాదులు

### - అదనపు కమిషనర్ ఏ.వి.రమణి

విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన (నెం.1800-4250-0009) కార్యక్రమానికి 163 ఫిర్యాదులు అందాయి. జివిఎంసి అదనపు కమీషనర్ ఏ.వి.రమణి హాజరై పలువురి నుండి వచ్చిన ఫిర్యాదు లను స్వీకరించారు. ఇందులో ప్రధాన కార్యాలయానికి-58, 1వ జోన్‌కు సంబంధించి-29, 4వ జోన్‌కు సంబంధించి-17, 5 జోన్‌కు సంబంధించి-39, 6వ జోన్‌కు సంబంధించి-20 ఫిర్యాదులు అందాయి. 2వ జోన్, 3వ జోన్ భీమిలి అనకాపల్లి నుండి ఎటువంటి ఫిర్యాదులు అందలేదు. స్పందనలో నమోదైన ఫిర్యాదులను తక్షణం పరిక్షరించాలని, అదేవిధంగా సదరు విషయాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయడంతో పాటు స్పందన రిజిష్టర్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. సంబంధిత అధికార్లు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి 3 రోజులలోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## రాయితీపై కడక్ నాథ్ కోళ్ల పంపిణీ

నాతవరం : ప్రభుత్వం రాయితీపై కడక్నాథ్ పెరటి కోళ్ల పంపిణీ చేస్తుందని నాతవరం ఏపీఎం పట్నాల మంగ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సుమారు 21 రోజుల వయస్సు గల కడక్నాథ్ కోడి పిల్లలను రూ .150, 16 వారాల వయస్సు గల కోడిపెట్ట రూ 285కు ఇస్తామన్నారు. ఇది 220 నుంచి 275 వరకు గుడ్లు పెడుతుందన్నారు. తక్కువ శక్తి ఎక్కువగా ఉన్నందున మార్కెట్లో కడక్నాథ్ కోళ్ల మాంసం గుడ్లు మంచి గిరాకీ ఉందన్నారు. గత నెలలో కొంత మందికి పంపిణీ చేసిన కోళ్లు ఆరోగ్యంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. 21 రోజుల వయస్సు గల 45 కోడి పిల్లలు రూ 860 కు అందిస్తామన్నారు. ఈ సమాచారాన్ని గ్రామసభల ద్వారా డ్వాక్రా సంఘాలు మహిళలకు తెలియజేశామన్నారు. వివరాలకు తమ కార్యాలయంలో, 9704600765 నెంబర్లో సంప్రదించాలని కోరారు.

## పేరం గ్రూప్ వారి ఆర్టీ బ్రాంచ్ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు



విశాఖపట్నం : ఎంతోమంది నిరుద్యోగ యువతకు, పదవీ విరమణ చేసిన వారికి, గృహిణులకు, యువతీయువకులకు గత మూడు సంవత్సరాలుగా ఉపాధి కల్పనలో దిక్సూచిగా మారి, విజయకేతనం ఎగుర వేస్తున్న... పేరం గ్రూప్ వారి రామ టాకీస్ బ్రాంచ్ వారి నాలుగవ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్థ సీఎండీ అండ్ గాయని మహేష్ బాబు మాట్లాడుతూ... ఈ సందర్భంగా ప్రత్యేక మహిళా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, వారి కాళీ సమయాన్ని వినియోగించుకుని ... మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలని మహిళలు అన్నిట్లో ముందుండాలని... రియల్ ఎస్టేట్ రంగం శరవేగంగా దూసుకుపోతుందని... " భూమి తోనే విజయం - కాళీ సమయమే ధనం " అనే బ్రోచర్ ఆవిష్కరణ చేసి ప్రతి ఒక్క గృహిణి వారి సమయాన్ని ఇక్కడ పెట్టి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎన్నో రంగాల్లో స్త్రీలు ముందుకు వస్తూ వారి ఉన్నతిని చాటు కుంటున్నారు అని... ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేస్తున్న ఈ శిక్షణ శిబిరం అందరూ వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. బ్రాంచ్ డైరెక్టర్ మార్కెటింగ్ హరికుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వందలాది మంది నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి వారి విజయానికి కారణమైన మా సిబ్బంది మరియు మిత్రులు... ఈ మహిళా సాధికారత విషయంలో గొప్ప మార్పులు తీసుకురావడానికి మా సంస్థ సీఈఓ పేరం హరిబాబు మాకు ఆదర్శం అని వారి ఇద్దరు కుమార్తెలు రియల్ ఎస్టేట్ రంగంలో ఉంచి మహిళలు దేనిలోనూ తక్కువ కాదని నిరూపిస్తూ... విజయ పథంలో దూసుకు వెళ్తున్నారని...అందరూ ఆ దిశగా అడుగులు వేసి వారి జీవితాల్లో సాధికారత సాధించాలని ఆకాంక్షించారు." మరో అతిథి డైరెక్టర్, లీడర్ ఆర్.మణిభూషణ్ మాట్లాడుతూ మానవ జీవితంలో... ఇల్లు, ఇల్లాలు రెండు చాలా ముఖ్య పాత్రను పోషిస్తాయని... అలాంటి ఇంటి మహారాణులుకు వారి ఖాళీ సమయాన్ని ధనంగా మార్చే.... శిక్షణ ఈ శిబిరం ద్వారా దొరుకుతుందని, ఏ విధమైన ఒత్తిడి లేకుండా... జీవితంలో స్థిరపడ డానికి స్థిరాస్తి వ్యాపారం ఒక్కటే మార్గమని... తెలిపారు...మరో అతిథి ఎఎం.ప్రసాద్ మాట్లాడుతూ వ్యాపారం ఏదైనా... ఉద్యోగం ఏదైనా...ఎక్కడైతే మహిళలు ఉంటారు. విజయాలు వారి సొంతం అవుతాయి. అందుకు నిదర్శనం పేరం అని కొనియాడారు. మరో అతిథి వెంకట్రామన్, కాయర్ బోర్డ్ మేనేజర్ మాట్లాడుతూ కేరళలో అత్యధిక శాతం మహిళలే ఎక్కువగా పని చేస్తారని, మహిళా సాధికారతకు తొలినాళ్లలోనే అడుగులు వేసిన భారతీయ సంస్కృతి గొప్పదని, మహిళలను గౌరవించడం, పూజించడం మన సాంప్ర దాయమని లక్ష్మీ, సరస్వతి, పార్వతి రూపాలు కాదని, మార్గనిర్దేశం అని తెలియజేశారు.

ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సంస్థ వార్షికోత్సవంలో పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## శివ నామస్మరణతో మారుమోగుతున్న శివాలయాలు

### క్యూలైన్‌లో నిల్చున్న భక్తులు



సబ్బవరం : కార్తీక మాసం తొలి సోమవారం పుర స్కరించుకుని సబ్బవరం మండలంలోని శివా లయాలు అన్నీ శివ నామస్మరణతో మారు మోగు తున్నాయి. భక్తులు స్వామిని దర్శించు కోవడానికి క్యూలైన్‌లో బారులు తీరారు. సబ్బవరం మండలం లోని సబ్బవరం శివాలయం ఉమారామ లింగేశ్వర స్వామికి, ఇరువాడ భీమలింగేశ్వర స్వామికి, గొర్లివాని పాలెం ఉమా మహేశ్వర స్వామికి, పెద నాయుడు పాలెం శివారు గణపతినగర్‌లో మల్లిఖార్జున స్వామికి, లింగాల తిరుగుడు భీమలింగేశ్వరస్వామికి, పెద యాతపాలెం గౌరీ పరమేశ్వరులకు స్వామి, దేవీపురం లోని లింగేశ్వరస్వామికి, వంగలిలోని భీమ లింగే శ్వరస్వామి ఉదయం 5 గంటల నుండి స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించారు. దేవీపురంలోని కార్తీకమాసం పుర స్కరించుకుని తొలి సోమవారం లింగేశ్వరస్వామి క్షేత్రమైన దక్ష వాటికలో అభిషేకాలు, పూజలు, హోమాలు, శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొండపైన శివాలయంలో ఆనందభైరవ లింగానికి దక్షవాటికలో లింగాలపై భక్తులు సహస్రా లతో అభిషేకాలు చేశారు. శ్రీ విద్యాట్రస్టు నిర్వాహకులు కె.ప్రభాకర్ భక్తు లకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## ఇసుక రీచులు ఏర్పాటు చేయాలంటూ ప్రభుత్వ ఆదేశాలు



ఆర్డీవో ఎస్.మల్లిబాబు

పెద్దాపురం : జిల్లాలో ఇసుక కొరత కారణంగా గోదావరి ఇసుకతో పాటు, నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న కాలు వలు, వాగులు, వంకల ఇసుకను రెండు రోజు లలో గుర్తించి ఇసుక రీచులు ఏర్పాటు చేయమని ప్రభు త్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలి పారు. సోమవారం ఆర్డీవో ఛాంబర్లో పాత్రి కేయులతో మాట్లాడుతూ డివిజన్ లో ఉన్న నదీ పరీవాహక ప్రాంతాలలో ఇసుక తరలించడానికి స్థానిక మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి అనుమతితో ఇసుకను వినియోగించు కోవచ్చని తెలిపారు. ఇసుక కావలసిన వారు గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి ప్రభుత్వ చలాన కట్టి ఎస్3 ఫారం ద్వారా అనుమతి పొందాలని చెప్పారు.డివిజన్ లో పంపా, ఏలేరు, తాండవ ఇసుక లభ్యమయ్యే ప్రాంతాలని, ఇసుకకు సంబంధించిన రికార్డులను గ్రామ కార్యదర్శి నిర్వ హిస్తారని తెలిపారు.పంచాయతీ అనుమతి లేకుండా చట్ట విరుద్ధంగా ఇసుకను త్రవ్విన,రవాణా చేసిన ట్రాక్టర్, లారీలను సీజ్ చెయ్యడం, రూ.10 వేలు జరిమానా, యజమానిపై క్రిమినల్ కేసు పెట్టడం జరుగుతుందని తెలిపారు.నదీ పరీవాహక ప్రాంతాల్లో ఉన్న ఇసుక లోకల్ మండల పరిధిలో ఉపయోగించాలే తప్ప వేరే చోటికి తరలించకూడదని ఆర్డీవో తెలిపారు.

# పూర్వ విద్యార్థుల కలయిక





భీమునిపట్నం : స్థానిక నోవాటెల్‌లో పూర్వ విద్యా ర్థుల కలయిక జరిగింది. 1980 నుంచి 89 వరకూ భీమిలి సెయింట్ ఆన్స్ ప్రాథమిక, ప్రాదమికోన్నత పాఠశాలలో చదివిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్వాహక కమిటీ సభ్యులు అవనాపు. వెంకట రవికుమార్, ఎం.సాయి ఉమా శంకర్,. అడిదం. అంజనీ కుమార్, డి.సుకన్య, నాచు హరి లు వివిధ ప్రాంతాల్లో ఉన్న వారికి ఫోన్‌లు చేసి ఆహ్వానించారు. ఈ పూర్వ విద్యా ర్థుల కలయికలో బెంగళూర్, హైదరాబాద్, రాయపూర్ ప్రాంతాల్లో ఉన్న వారు సుమారు వంద మంది పాల్గొన్నారని నిర్వాహక కమిటీ సభ్యులు చెప్పారు.

ఒక్కసారి అందరూ ఎన్నో ఏళ్ళకు కలిసి నందుకు ఉత్సా హంగా పాటలు, కబుర్లు చెప్పుకుంటూ ఆనందంతో గడిపారు. ఒక్కసారిగా అందరూ చదువు కునే రోజులు గుర్తు చేసుకున్నారు.

## జాతీయ బాలోత్సవానికి ఎస్‌ఎఫ్‌ఎస్ విద్యార్థులు







విశాఖసిటీ: న్యూఢిల్లీ బాలభవన్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 14వతేదీ నుంచి మూడురోజులు పాటు జరిగే జాతీయ బాలోత్సవానికి సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులు హాజరవుతున్నారని విసిఎస్‌పి బాలభవన్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.వి.రమణ పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ సహకారంతో నేషనల్ బాలభవన్ నిర్వహిస్తున్న ఈ ఉత్సవంలో పాల్గొంటున్న ఆర్.హెచ్:.టీనా, జి.డింపుల్, ఎస్.ప్రభాకరరావులు మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పే జానపద నృత్యాలను ఆర్.నాగరాజ్ పట్నాయక్ కొరియో గ్రఫీలో ప్రదర్శి స్తారు. ఆర్.హెచ్. టీనా గతంలో థాయ్‌లాండ్‌లో జరిగిన అంతర్జాతీయ నృత్యో త్సవంలోను, కర్ణాటక, ఒడిస్సా, న్యూఢిల్లీ ప్రాంతాల్లో జరిగిన జాతీయ నృత్యోత్సవాల్లో పాల్గొనగా, డింపుల్ ఒడిస్సా, ఆంధ్రా పర్యాటక ఉత్సవాల్లోనూ, న్యూఢిల్లీ అంతర్జాతీయ జానపద నృత్యో త్సవంలో పాల్గొంది. ప్రభాకర్ విశాఖ ఉత్సవ్, దివ్య వాణి(హైదరాబాద్) సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొని జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్ అభినందనలు అందుకున్నాడన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన బాలలు సుమారు 200మంది వరకు హాజరయ్యే ఈ బాలోత్సవంలో టీనా, డింపుల్, ప్రభాకర్‌లు వివిధ సృజనాత్మకత, జానపద సదస్సులో కూడా పాల్గొంటారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ ఉత్సవంలో హాజరవుతున్న ఈ విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ రెవరండ్ ఫాదర్ ఇన్నారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

## మంత్రి మల్లాడితో జనసేన అధినేత పవన్ మాటామంతి



యానాం : పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావును జననేన అధినేత పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. యానాం నుంచి ఢిల్లీ పయానమై వెళ్తున్న మంత్రి మల్లాడి విశాఖపట్నం విమానాశ్రయంలోని విఐపి లాంచ్‌లో ఉండగా పవన్ రావటం జరిగింది. విశాఖలో నిర్వహిస్తున్న జన నేన లాంగ్ మార్చ్ లో పాల్గొనేందుకు పవన్ విశాఖ రావటం జరిగింది. ఆ సయా యంలో అక్కడ పుదుచ్చేరి మంత్రి మల్లాడి ఉన్నరని సమాచారం తెలుసుకున్న పవన్ మర్యాదపూర్వకంగా కలిసారు. కోంత సమాయం ఇరువురు పలు అం శాలపై చర్చించుకున్నారు. ముఖ్యంగా యానాంలో జరిగే వృద్రశ్రమ కార్యక్రమ మాలకు సంబందించి జరిగే వేడుకలను యానాం హాజరుకావలని మంత్రి మల్లాడి జననేన అధినేత పవన్ కళ్యాణ్ ను కోరారు. దీనికి పవన్ సానుకులం గా స్పందించి యానాం వృద్ధశ్రమ వేడుకలకు హాజరుకానునట్లు చెప్పారు.

## అయ్యప్పస్వామి సేవాపీఠంలో నిత్యాన్నదానం ఆహ్వానపత్రిక



భీమునిపట్నం: భీమిలి మండలం లక్మీపురం గ్రామంలో అయ్యప్ప స్వామి సేవాపీఠం లో నిత్యాన్న దానం ఆహ్వానపత్రిక ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ము త్తం శెట్టి.శ్రీనివాసరావు ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పశుగణా భివృద్ధి సంగం చైర్మన్ గాడు వెంకటప్పుడు పెదబాబు, మద్దిల వెంకటరమణ, బోని బంగారు నాయుడు, గాడు శ్రీను, గాడు తాతినాయుడు, అయ్యప్ప స్వామి సేవాపీఠం సభ్యులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణాలు దివ్యాంగులకు అందేలా చర్యలు తీసుకోవాలి



అచ్యుతాపురం : ప్రభుత్వం అందిస్తున్న కార్పొరేషన్ రుణాలు దివ్యాంగులకు ఎటువంటి నిబంధ నలు లేకుండా ఇవ్వాలని శ్రీ స్వామి వివేకానంద దివ్యాంగుల అసోసియేషన్ అద్యక్షుడు మేరుగు నూకరాజు అన్నారు .సోమవారం ఆయన జిల్లా కలక్టరు కార్యలయంలో దివ్యాం గులకు కార్పొరేషన్ రుణాలు అందేలా చర్యలు తీసుకొవాలని సంఘ సభ్యులుతో కలిసి స్పందనలో వినతిపత్రం అందజేశారు.

# స్పందనకు 22 అర్జీలు




నర్సీపట్నం : ప్రజాసమస్యల పరిష్కార వేదిక స్పందనలో భాగంగా సోమవారం 22 అర్జీలు వచ్చాయని తెలిపారు. సోమావరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. భూసంబంధ సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లు తదితరాలకు సంబంధించి ఫిర్యాదుదారులు తమ వినతులను ఏవోకు అందజేశారు. నర్సీపట్నం మండలం జోగుంపేట గ్రామానికి చెందిన లగుడు మల్లేశ్వరి తన దరఖాస్తులో సర్వేనెంబర్ 108.3 ఎ2లో తనకు 45 సెంట్ల భూమి ఉందని, ఆ భూమిని సర్వే చేసి ఆన్‌లైన్ చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించాలని కోరారు.

నర్సీపట్నం మండలం సుబ్బా రాయుడుపాలెం గ్రామానికి చెందిన పెపల్లి రాజబాబు తన దరఖాస్తులో తాను బిసి కార్పొరేషన్ ద్వారా వికలాంగుల కోటాలో రుణ సౌకర్యం పొంది పాన్‌షాప్ నిర్వహించు కుంటున్నానని, షాపుకి అవసరమైన సరుకులను తెచ్చు కొనుటకు మోపెడ్ స్కూటర్ మంజూరు చేయాల్సిందిగా కోరారు.

స్పందన కార్యక్రమానికి డివిజనల్ పంచాయతీ అధికారి శిరీష రాణి, గృహ నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్, ఐసిడిఎస్‌శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం ఒప్పందం వెనక్కి తీసుకోవాలి

నర్సీపట్నంః ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పంద చేసుకోవడంపై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాలని కోరుతలూ సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయ ఇన్‌చార్జ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సూర్యనారాయణకు ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి సాపిరెడ్డి నారాయణమూర్తి, మేకా సత్యనారాయణలు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిలభారత కిసాన్ సభలు(ఏఐకేఎస్)లో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాలు గతంలో ఆందోళన చేశాయన్నారు. ప్రభుత్వం అత్యుత్సాహంతో ఒప్పందం చేసుకొనుటకు సిద్ధమైందన్నారు. ఈ ఒప్పందాలను వ్యతిరేకిస్తూ దేశ రైతు సంఘాల నిరసనలు తెలుపుతున్నాయన్నారు.

అందులో భాగంగా నర్సీపట్నం డివిజన్ నుంచి ఈ నిరసన చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో సామాజిక హక్కుల కన్వీనర్ మాకిరెడ్డి రామునాయుడు, రైతు సంఘం జిల్లా నాయకులు జి.గురుబాబు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్.రమణ, వి.రాజుబాబు, జె.లోవరాజు, ఎస్.నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నీస్ బుక్ కోసం త్యాగయ్య కీర్తన

## డిసెంబర్ 29న చెన్నైలో సంగీత నృత్య మహోత్సవం

## ఒకేసారి 3 రికార్డుల కోసం యత్నం



కాకినాడ : భారతీయ సంస్కృతి,సంగీత వైభవాన్ని ఖండాంతరాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో త్యాగయ్య చారిటబుల్ ట్రస్ట్,త్యాగయ్య టీవీ సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 29న చెన్నై మహా నగరంలో సంగీత నృత్య మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని త్యాగయ్య టీవీ కార్యనిర్వహణాధికారి ఇ.ఆర్.జనార్ధన్ తెలిపారు. కాకినాడ టౌన్ హాల్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి సుమారు పదిహేను వేల మంది సంగీతకళాకారులు, 5వేలమంది వీణ, వేణు,మృదంగ వాయొలిన్ కళాకారులు వాయిద్య సహకారాన్ని అందిస్తారన్నారు.కూచిపూడి నృత్యంతోను,భరత నాట్య విన్యాసాలతోను, సంగీత వాద్యకళాకారుల సహకారంతో వేరువేరుగా 3 గిన్నీస్ రికార్డులను సొంతం చేసుకొనేందుకు ప్రయత్నం జరుగుతున్నాయి.10 వేల మంది కూచిపూడి, భరత నాట్య ,మోహినీ యాట్టం, కథాకళి నర్తకులు సమ్మేళనంతో " ఎందరో మహానుభావులు "అనే త్యాగరాజకీర్తన ఆలపించి నర్తిస్తారని తెలిపారు. చెన్నై నెహ్రూ స్టేడియంలో జరిగే ఈకార్యక్రమంలో గిన్నీస్ బుక్‌ఆఫ్ రికార్డు వారు నమోదు చేస్తారని తెలిపారు.ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనే వారు (డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టిహెచ్‌వైవైఏజిఏటివి.కాం) అనే వెబ్సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. నగరానికి చెందిన ప్రముఖ నాట్యాచార్య డా. కృష్ణ కుమార్ మాట్లాడుతూ కాకినాడ నగరం నుండి సుమారు నాలుగు వేల మంది కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మునుగంటి వెంకటరావు, కృషదేవరాయలు, పలువురు సంగీత కళాకారులు, నాట్యాగురువులు పాల్గొన్నారు.

# నేటి నుండి బీచ్ కబడ్డి పోటీలు

## ముస్తాబైన గంగదొడ్డి ప్రాంగణం



రావులపాలెం: కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో బీచ్ కబడ్డి పోటీలు అంబర్ చెరఖా వద్ద గంగదొడ్డి ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు క్రీడా ప్రాంగణాన్ని బీచ్ కబడ్డి పోటీలకు అనువుగా తయారుచేసినట్లు సిఆర్‌సి అధ్యక్ష కార్యదర్శులు మల్లిడి కనికిరెడ్డి, కర్రి అశోక్ రెడ్డిలు తెలిపారు.

ఈ సందర్భముగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర కబడ్డి అసోసియేషన్, కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్ (సిఆర్‌సి) ఆధ్వర్యంలో నేటి నుండి జరగబోయే సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బీచ్ కబడ్డి పోటీలకు పదమూడు జిల్లాలకు చెందిన పురుషుల జట్లు 13, స్త్రీల జట్లు 13 చొప్పున పాల్గొంటాయని తెలిపారు. పోటీలను తిలకించేందుకు వచ్చు వీక్షకులకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేసామన్నారు. సిఆర్‌సి రూప శిల్పి డా॥ గొలుగూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ సముద్ర తీరాల్లో నిర్వహించే బీచ్ కబడ్డి పోటీలు అదే వాతావరణంగా కల్పించడం జరిగిందని, ఈ పోటీలకు నాలుగు కోర్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలను అందరూ తిలకించాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కర్రి సుబ్బారెడ్డి, మాజీ ఎమ్‌పిపి కోట చెల్లయ్య, మాజీ జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన శ్రీరామకృష్ణ స్కూల్ విద్యార్థులు

## జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలకు ఎంపిక



కాకినాడ: జిల్లా క్రీడామైదానంలో ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 65వ ఏపీ అండర్ 14,17 బాలబాలికల అంతర్ జిల్లాల చాంపియన్ షిప్ పోటీలలో తూర్పు గోదావరి జిల్లా తరపున పాల్గొన్న శ్రీరామకృష్ణ స్కూల్‌కు చెందిన ఎనిమిది మంది విద్యార్థినులు సత్తా చాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు.అండర్-14 జిమ్నాస్టిక్స్ చాంపియన్ షిప్ పోటీలలో పి.హేమ,హన్సిక,ఎస్.మౌనిక ప్రసన్న,డి.కీర్తి అండర్-17 జిమ్నాస్టిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో బి.రంగ, జయ, యు.హరిణి ప్రియ,డి.మోహన రూప, కె.సుస్మితలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు అప్పారావు మాట్లాడుతూ...జిమ్నాస్టిక్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికైన విద్యార్థులు నవంబర్ 10వ నుండి ఆగ్రాలో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారని తెలిపారు.శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు సి.సూర్యనారాయణ మాట్లాడుతూ.. అండర్ 14,17 బాలికల చాంపియన్‌షిప్ కప్ గెలుచుకున్న జట్టులో తమ స్కూల్ విద్యార్థులు ఉండడం గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భం గా విద్యార్థినులను ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ వినయ్ అభినందించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోకెడ రాంబాబు,కార్యదర్శి కె.ఎస్.వి.ప్రసాద్,స్కూల్ కరస్పాండెంట్ వేణునాదం,సమితి సభ్యులు,ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొని అభినందించారు.

### శివ నామస్మరణతో...

# మార్మోగిన శైవ క్షేత్రాలు



రావులపాలెం: కార్తీక మాస సోమవార పర్వదినం పురస్కరించుకొని మండలంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.

తెల్లవారుఝాము నుండే భక్తులు శివాలయాలకు చేరుకొని భక్తి శ్రద్దలతో ఆదిదేవునికి విశేష అభిషేకాలు చేయించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భముగా ఆలయ అర్చకులు బంగారు బాబు మాట్లాడుతూ కార్తీక మాసంలో శ్రవణా నక్షత్రంలో వచ్చిన సోమవారాన్ని కోటి సోమవారమని, అటువంటి సోమవారం రోజున ఈశ్వరున్ని దర్శించుకొని అభిషేకించిన కోటి సోమవారములు దర్శించినంత ఫలితం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భముగా ఆయా ఆలయాల వద్ద ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసారు.

# 17న వైఎంసిఎ సర్వసభ్యసమావేశం





కాకినాడ: ఈ నెల 17న సర్వసభ్యసమావేశం నిర్వహిచండం జరుగుతుందని యంగ్‌మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్(వైఎంసిఎ) కార్యదర్శి గాంధీ తెలిపారు.సోమవారం వైఎంసిఎ కార్యవర్గ సమావేశం ఆండ్రూస్ నగర్ నవభారత్ స్కూల్‌లో అధ్యక్షులు డా.పిఎం.హెగ్రీ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో నవంబరు నెల కార్యాచరణ కార్యదర్శి పిజెవికె.గాంధీ వివరించారు.ఈనెల16న సాయంత్రం 5గం॥లకు రామారావు పేటలోని షాలేము ప్రార్ధనా మందిరంలో వీక్ ఆఫ్ ప్రేయర్ జరుగురుగుతుందనీ,17న మధ్యాహ్నం 3గం॥లకు రామారావు పేట సిటి టెబర్నికల్ చర్చిలో సర్వసభ్య సమావేశం జరుగుతందన్నారు.ఈ సమావేశానికి సభ్యులందరూ విధిగా హాజరవ్వాలన్నారు.ఈ సమావేశంలో వైఎంసిఎ కోశాధికారి శీరం ఐజక్,సహాయ కోశాధికారి చప్పిడి సామ్యూల్ విక్టర్,ఎంఎపి. విజయకుమార్,జాన్,ఎస్తేరు, రాణి ముల్లర్ పాల్గొన్నారు.

# టాలీవుడ్ రీమేక్ మంత్రం



**పరభాషల్లో ప్రేక్షకాదరణ పొందిన చిత్రాల్ని రీమేక్ చేయడం ఎప్పటి నుంచో వస్తున్న ఆనవాయితీ. ఓ రకంగా స ృజనాత్మకతను దిగుమతి చేసుకునే ప్రక్రియగా రీమేక్‌లను అభివర్ణించవొచ్చు. బాక్సాఫీస్ కోణంలో రీమేక్ సినిమాలకు సక్సెస్‌శాతం ఎక్కువగా ఉంటుంది. వాణిజ్యపరంగా ఓ భాషలో మంచి ఫలితాన్ని అందుకున్న సినిమా మరో భాషా ప్రేక్షకుల్ని కూడా అలరిస్తుందనే భరోసా ఉంటుంది. దాంతో వివిధ భాషా చిత్రాలు పరస్పరం రీమేక్‌లను అందిపుచ్చుకుంటున్నాయి. ప్రస్తుతం తెలుగు చిత్రసీమలో ఈ రీమేక్‌ల ట్రెండ్ ఎక్కువైంది. ఇతర భాషల్లో భారీ విజయాల్ని సాధించిన చిత్రాలు తెలుగు తెరపై పునర్నిర్మాణం కావడానికి సిద్ధమవుతున్నాయి. ఇందులో పలువురు అగ్రహీరోల చిత్రాలుండటం విశేషం..**

రాజకీయం, కుటుంబ ఆధిపత్యం, అండర్‌వరల్డ్ అంశాలు మేళవించిన పొలిటికల్ డ్రామాగా లూసిఫర్ మలయాళంలో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. హీరో ప ృథ్వీరాజ్ సుకుమారన్ తొలిసారి దర్శకత్వం వహించిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా బాక్సాఫీస్ దగ్గర వందకోట్లకుపైగా కలెక్షన్స్ రాబట్టింది. స్టీఫెన్ నెడుంపల్లి అనే శక్తివంతమైన వ్యక్తి పాత్రలో మోహన్‌లాల్ అభినయం అందరిని ఆకట్టుకుంది. ఈ చిత్రాన్ని తెలుగులో చిరంజీవి కథానాయకుడిగా రీమేక్ చేయబోతున్నారు. కొణిదెల ప్రొడక్షన్ పతాకంపై రామ్‌చరణ్ ఈ సినిమా తెలుగు హక్కుల్ని తీసుకున్నారు. తెలుగు నేటివిటీకి అనుగుణంగా ఒరిజినల్ స్క్రిప్ట్‌లో మార్పులు చేయబోతున్నారని సమాచారం. దర్శకత్వ బాధ్యతల్ని ఎవరు చేపడుతారనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం చిరంజీవి.. కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నారు. ఇది పూర్తయిన తర్వాత లూసిఫర్ రీమేక్ పట్టాలెక్కనుంది.

**పీకే పింక్...రాజకీయాల్లో బిజీగా ఉండటంతో**

గత రెండేళ్లుగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు పవన్‌కల్యాణ్. తిరిగి ఆయన కెమెరా ముందుకురాబోతున్నారు. హిందీలో విజయవంతమైన పింక్ (2016) చిత్రాన్ని తెలుగులో పవన్‌కల్యాణ్ ప్రధాన పాత్రలో రీమేక్ చేయబోతున్నారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజుతో కలిసి బాలీవుడ్ నిర్మాత బోనీకపూర్ ఈ సినిమాను నిర్మిస్తారు. వేణుశ్రీరామ్ దర్శకుడు. కోర్ట్‌రూమ్ డ్రామాగా తెరకెక్కిన పింక్ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ లాయర్ పాత్రను పోషించారు. తాప్సీ నాయికగా కీలక పాత్రలో కనిపించింది. ముగ్గురమ్మాయిల



జీవితంలో చోటుచేసుకున్న అనూహ్యపరిణామాలు వారిని కోర్ట్ ముందు దోషులుగా ఎలా నిలబెట్టాయి? కేసు నుంచి ఓ లాయర్ వారిని ఎలా తప్పించాడన్నది చిత్ర ఇతివ ృత్తం. హిందీలో అమితాబ్‌బచ్చన్ పోషించిన పాత్రను తెలుగులో పవన్‌కల్యాణ్ చేయబోతున్నారు. వచ్చే ఏడాది ప్రథమార్థంలో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశముందని చెబుతున్నారు.

**వెంకటేష్‌తో తమిళ అసురన్..**

ధనుష్ కథానాయకుడిగా తమిళంలో రూపొందిన అసురన్ చిత్రం ఇటీవలే ప్రేక్షకులముందుకొచ్చింది. వెట్రిమారన్ దర్శకత్వం వహించారు. వెక్కై అనే తమిళ నవల ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. తన భూమిని కాపాడుకోవడానికి నిమ్న కులానికి చెందిన ఓ యువకుడు అగ్రకులానికి చెందిన భూస్వామిని హత్య చేస్తాడు. ఈ నేపథ్యంలో అగ్రవర్ణాల ఆగ్రహానికి గురైన ఆ యువకుడిని రక్షించుకోవడానికి అతడి తండ్రి చేసే ప్రయత్నాలేమిటన్నదే అసురన్ చిత్ర ఇతివ ృత్తం. కుల, వర్గ విభేదాల్ని చర్చిస్తూ తమిళంలో పెద్ద విజయాన్ని సొంతం చేసుకుందీ చిత్రం. ఈ సినిమా తెలుగు రీమేక్‌లో వెంకటేష్ కథానాయకుడిగా నటించబోతున్నారు. దర్శకుడు ఇంకా ఖరారు కాలేదు. సురేష్ ప్రొడక్షన్స్‌తో కలిసి అసురన్ నిర్మాత కలైపుల్ థాను తెలుగు రీమేక్‌ను నిర్మించనున్నారు.

**అజయ్‌దేవ్‌గణ్ రెయిడ్‌లో నాగార్జున..**

నాగార్జున కథానాయకుడిగా నటించిన మన్మథుడు-2 చిత్రం ఆశించిన విజయం సాధించలేదు. ప్రస్తుతం నాగార్జున చిత్రాలేవి ఖరారు కాలేదు. తాజా సమాచారం ప్రకారం ఆయన బాలీవుడ్





చిత్రం రెయిడ్ రీమేక్‌లో నటించబోతున్నారని తెలిసింది. అజయ్‌దేవ్‌గణ్ హీరోగా రాజ్‌కుమార్ గుప్తా దర్శకత్వంలో రూపొందిన రెయిడ్ చిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా ఆకట్టుకుంది. 1980 దశకంలో ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఓ ఆఫీసర్ చేపట్టిన భారీ ఆపరేషన్ స్ఫూర్తిగా ఈ సినిమాను రూపొందించారు. ఈ సినిమా తెలుగులో రీమేక్‌లో నటించడానికి నాగార్జున ఆసక్తిగా ఉన్నారని అంటున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.

**అంధాదున్ రీమేక్‌లో నితిన్..**

ఆయుష్మాన్‌ఖురానా, టబు, రాధికాఆప్టే ప్రధాన పాత్రల్లో నటించిన హిందీ చిత్రం అంధాదున్ జాతీయ పురస్కారాన్ని దక్కించుకుంది. శ్రీరామ్ రాఘవన్ దర్శకత్వం వహించారు. బ్లాక్ కామెడీ థ్రిల్లర్‌గా ఈ సినిమా ప్రేక్షకుల్ని మెప్పించింది. బ్రతుకుతెరువు కోసం అంధుడిగా నటించే ఓ పియానో వాయిద్యకారుడు అనుకోకుండా ఓ హత్యకు సాక్షిగా నిలవడం..ఆ తర్వాత అతని జీవితంలో ఎదురైన ఘటనల సమాహారంగా ఈ సినిమాను రూపొందించారు. ఈ చిత్ర తెలుగు రీమేక్‌లో నితిన్ నటించబోతున్నాడు. ప్రస్తుతం తెలుగు వెర్షన్ స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. దర్శకుడి కోసం అన్వేషణ సాగుతున్నది.

**తెరీ..రీమేక్‌లో రవితేజ**

ప్రస్తుతం రవితేజ కథానాయకుడిగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో పోలీస్ కథాంశంతో ఓ సినిమా రూపొందుతున్నది. తమిళ చిత్రం తెరీ ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. శ ృతిహాసన్ కథానాయిక.

**రెడ్‌గా రామ్..**

తమిళ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం తడమ్ ఈ ఏడాది మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అరుణ్‌విజయ్ కథానాయకుడిగా మాగిజ్ తిరుమేని దర్శకత్వంలో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇందులో అరుణ్‌విజయ్ ద్విపాత్రాభినయంలో నటించారు. మర్డర్ మిస్టరీ నేపథ్యంలో ఉత్కంఠగా సాగిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కూడా విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తెలుగు రీమేక్ రెడ్‌లో రామ్ నటిస్తున్నారు. కిషోర్ తిరుమల దర్శకుడు. స్రవంతి రవికిషోర్ నిర్మాత. ఈ నెల 16 నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. ఏప్రిల్‌లో విడుదల చేయబోతున్నారు.

**రెండు రీమేక్‌లలో సుమంత్..**

సుమంత్ రెండు రీమేక్ చిత్రాల్ని అంగీకరించారు. తమిళ దర్శకుడు ప్రదీప్ క ృష్ణమూర్తి దర్శకత్వంలో సుమంత్ ఓ సినిమా చేయబోతున్నారు. కన్నడ థ్రిల్లర్ కావలుదారికి రీమేక్ ఇది. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. దీనితో పాటు మలయాళం గ్యాంగ్‌స్టర్ కామెడీ చిత్రం పడయోట్టమ్ తెలుగు రీమేక్‌లో సుమంత్ నటించబోతున్నారు. కొత్త దర్శకుడు వినుయజ్ఞ నిర్ధేశక బాధ్యతల్ని చేపట్టనున్నారు.

**పూర్తికావొచ్చిన 96..**



ప్రస్తుతం శర్వానంద్ తమిళ చిత్రం 96 రీమేక్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. సమంత కథానాయిక. ప్రేమ్‌కుమార్ దర్శకుడు. దిల్‌రాజు నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తికావొచ్చింది. తమిళంలో విజయ్‌సేతుపతి, త్రిష జంటగా నటించిన 96 హ ృద్యమైన ప్రణయగాథగా యువతరాన్ని ఆకట్టుకుంది.



# ఇండో-అమెరికన్ త్రివిధ దళాల కసరత్తుకు ఏర్పాట్లు సిద్ధం

**నవంబర్ 15 నుండి 22వ తేదీ వరకు**

**ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ అధికారులు రక్షణ సహాయ కార్యక్రమాలు**



కాకినాడః బీచ్ సమీపంలోని నేవెల్ ఎన్‌క్లేవ్ వద్ద జరుగనున్న ఇండో అమెరికన్ త్రివిధ దళాల కసరత్తు కోసం ఏర్పాట్లు చేపడుతున్నట్లు విశాఖపట్నం నేవెల్ వైస్ అడ్మిరల్ ఎస్.ఎన్.ఘర్మోడే తెలిపారు. సోమవారం కాకినాడ బీచ్ వద్ద గల నేవెల్ ఎన్ క్లేవ్ వద్ద జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, ఎస్.పి. అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి వైస్ అడ్మిరల్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ త్రివిధ దళాల కసరత్తులో పాల్గొనే ఇండియన్ ఆర్మి స్టాఫ్ ఇప్పటికే కాకినాడ ఎన్ క్లేవ్ ప్రాంతానికి చేరుకుని, కసరత్తులు మొదలు పెట్టారన్నారు.

ఈ కసరత్తులో యు,.ఎస్. మెరైన్ లు కూడా పాల్గొనే అవకాశం ఉన్నందున నేవెల్ ఎన్ క్లేవ్ తీర ప్రాంతం నుండి నాలుగున్నర కిలోమీటర్ల మేర జన సమూహం, మత్స్యకారుల పడవలను నిలుపుదల చేయాలని మత్స్యశాఖ అధికారులకు సూచించారు. అదే విధంగా ఈ ప్రాంతం పరిశుభ్రతతో పాటు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, ఎస్.పి. నయీమ్ అస్మీలను వైస్ అడ్మిరల్ కోరారు.

ప్రకృతి వైపరిత్యాల సమయంలో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ అధికారులు రక్షణ సహాయ కార్యక్రమాలు చేపట్టే ఈ కసరత్తుల నిర్వహణ సమయంలో ఈ ప్రాంతంలో జన సంచారం, వాహన సంచారం లేకుండా చూడాలన్నారు. ఈ మేరకు స్థానిక ప్రజలకు, మత్స్యకారులకు అవగాహన కల్పించాలని వైస్ అడ్మిరల్ ఘర్మోడే కోరారు.

ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ఈ కసరత్తు నిర్వహణకు జిల్లా యంత్రాంగం నుండి పూర్తి సహాయం అందిస్తామని, నేవెల్ ఎన్ క్లేవ్ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లడంతో పాటు, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని డిపిఓ నాగేశ్వరరావు నాయక్ కు కలక్టరు సూచించారు. విశాఖపట్నం నుండి హెలికాప్టర్ ద్వారా నేవెల్ ఎన్ క్లేవ్‌కు చేరుకున్న వైస్ అడ్మిరల్‌కు కలక్టర్, ఎస్.పి.లు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నేవెల్ కమాండర్లు రాహుల్ శంకర్, సుజిత్ రెడ్డి, కర్నల్ యం.ఎస్.గ్రేవాల్, 19వ బెటాలియన్ చెన్నై రెజ్మెంట్, లెఫ్టనెంట్ కమాండెంట్ ప్రభాత్, లెఫ్టెనెంట్ వి.నాయక్, లెఫ్టెనెంట్ రామకృష్ణ, ఆర్.డి.ఓ. చిన్ని కృష్ణ, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## స్వామివారి ఆశీస్సులు తీసుకున్న ప్రముఖులు



హిందూ ధర్మ ప్రచారయాత్రలో భాగంగా జూబ్లిహిల్స్, జలవిహార్ రామరాజు నివాసంలో శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్న పలువురు నగర ప్రముఖులు. ఈ కార్యక్రమంలో స్వామివారి హిందూ ధర్మ ప్రచారయాత్ర తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త, దరువు ఎండీ సీహెచ్ కరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు శిక్షణ

**జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ**





విశాఖపట్నం జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ ప్రేరణ ఉపాధి కొరకు ఉచిత శిక్షణ కార్యక్రమంను కమ్యూనిటి పోలిసింగ్ లో భాగంగా గిరిజన యువతీ, యువకులకు స్వయం ఉపాధి పొందేందుకు స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్, ఆరిలోవ, విశాఖపట్నం వారి సహకారంతో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ పూర్తిచేసుకుని వచ్చిన గిరిజన యువత జిల్లా ఎస్పీ కలుసుకుని తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

ముంచింగిపుట్టు, పెదబయలు, గూడెంకొత్తవీధి, హుకుంపేట, పాడేరు, డుంబ్రిగుడ మరియు జి.మాడుగుల మండలాలకు చెందిన మారుమూల ఏజెన్సీ గ్రామాల నుంచి పదవ తరగతి మరియు ఇంటర్ పూర్తి చేసిన గిరిజన యువత మొత్తం 39 మందికి 1. మిషన్ ఆపరేటర్, 2. రిటైల్ సేల్స్ అసోసియేట్స్‌గా 60 రోజులు శిక్షణ పూర్తి చేసుకుని వచ్చారు. వీరికి శిక్షణ కాలంలో భోజన మరియు వసతి సౌకర్యాలను ఉచితంగా కల్పించారు.

అనంతరం వీరందరికీ వివిధ కంపెనీలలో ఉపాధి కల్పించి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. మిషన్ ఆపరేటర్ గా 26 మందికి హైదరాబాదు, జీడిమెట్లలో ఉన్న హెట్రో కంపెనీలో ఉచిత వసతి మరియు రూ.10,000/- పైగా ఇతర అలవెన్సులుతో కలుపుకొని జీతం వస్తుందన్నారు. .

రిటైల్ సేల్స్ అసోసియేట్స్ 13 మందికి విశాఖపట్నంలోని వైజాగ్ సెంట్రల్, సీఎంఆర్ సెంట్రల్, రిలయన్స్ ట్రెండ్స్‌లలో సుమారుగా రూ:10,000/- పైగా ఇతర అలవెన్సులుతో కలుపుకొని జీతం వస్తుందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ శిక్షణ పూర్తిచేసుకున్న గిరిజన యువత శ్రద్ధతో నేర్చుకున్న దానిని కొత్త ఉద్యోగ బాధ్యతలలో కష్టపడి పనిచేసి సంస్థకి, మీ ప్రాంతానికి పేరు తేవాలని, తోటివారికి మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు.

చదువుకున్నా వృత్తి నైపుణ్యం లేక యువత అవకాశాలను అందిపుచ్చు కోలేక వెనుకబడుతున్నారని అందువలన, మరింత మంది గిరిజన యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో జిల్లా పోలీసులు కృషి చేస్తున్నారని, గిరిజన యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని స్వయం సమృద్ధి సాధించాలని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యుట్ మరియు హెచ్.పి.సి.ఎల్., సీనియర్ మేనేజర్ లైన పల్లె శ్రీనివాసరావు, మహేష్ - ఇన్స్పెక్టర్లు ఏ వెంకటరావు, నల్లి సాయి, ఎల్.మన్మధరావు - సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పూడిమడకలో అపారిశుద్ధ్యం

**పరిశీలించిన దొరస్వామి, సుకుమార వర్మ**



అచ్యుతాపురం : మత్స్యకార గ్రామమైన పూడిమడకను సోమవారం బ్రాండిక్స్ భారత బాగస్వామి దొరస్వామి ,డీసీసీబి చైర్మన్ యు.సుకుమార వర్మ (తేజ) సందర్శించి పూడిమడకలో పేరుకుపోయిన చెత్తను పరిశీలించారు .

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వాసుపల్లి శ్రీనువాసరావు, చేపల వెంకటరమణ, పోలవరపు పారునాయుడు, ద్వారపురెడ్డి బాబ్జి , డివిఎస్ఎన్ రాజు, గంగిరి రవి ,సూరాడ ధనరాజు ,ఎరిపల్లి కాసుబాబు తదితరులు ఉన్నారు.

## టీ20 ప్రపంచకప్‌కు కొత్త ఫార్మాట్

**షెడ్యూల్ విడుదల**

దుబాయ్: పొట్టి ప్రపంచకప్ షెడ్యూల్ వచ్చేసింది. ఈసారి ప్రపంచకప్‌లో పపువా న్యూగినియా, ఐర్లండ్, నెదర్లాండ్స్, నమీబియా, స్కాట్లాండ్ వంటి చిన్న దేశాలు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాయి. మొత్తం 16 దేశాలు ఈ మెగాటోర్నీలో తలపడనున్నాయి. క్వాలిఫయర్ మ్యాచ్‌లు ముగియడంతో ఈ టోర్నీకి సంబంధించిన పూర్తి షెడ్యూలును ఐసీసీ విడుదల చేసింది. టోర్నీలో అతి చిన్న జట్లు కూడా ఉండడంతో బోరు కొట్టకుండా ఉండేందుకు షెడ్యూల్ రూపకల్పనలో పలు జాగ్రత్తలు తీసుకుంది.

చిన్న జట్లను ఎ, బి గ్రూపులుగా విభజించిన ఐసీసీ అందులో రెండు పెద్ద జట్లను వేసింది. గ్రూప్-ఎలో శ్రీలంక లాంటి పెద్ద జట్టుతోపాటు పపువా న్యూగినియా, ఐర్లండ్, ఒమన్ జట్లు ఉన్నాయి. గ్రూప్-బిలో బంగ్లాదేశ్ వంటి పెద్ద జట్టుతోపాటు నెదర్లాండ్స్, నమీబియా, స్కాట్లాండ్‌ను వేసింది. ఈ రెండు గ్రూపుల్లో అగ్రస్థానంలో నిలిచిన జట్లు సూపర్-12కు అర్హత పొందుతాయి. ఇక, సూపర్-12లో ఉన్న జట్లను గ్రూప్-1, గ్రూప్-2గా విభజించారు. ఈ గ్రూపులో పాకిస్థాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్ వంటి బలమైన జట్లు ఉన్నాయి.

అక్టోబరు 18న కార్డినియా పార్క్‌లో శ్రీలంక-ఐర్లండ్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. నవంబరు 15న మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. భారత జట్టు మొత్తం 5 మ్యాచ్‌లు ఆడనుంది. అక్టోబరు 24న పెర్త్ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో ఆడనుండగా, 29న మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ఎ2తో ఆడనుంది. మూడో మ్యాచ్లో ఇంగ్లండ్‌తో మెల్‌బోర్న్‌లోనే తలపడనుంది. నవంబరు 5న బి1 విజేతతో నాలుగో మ్యాచ్, నవంబరు 8న ఆఫ్ఘనిస్థాన్‌తో సిడ్నీలో ఐదో మ్యాచ్ ఆడనుంది.

## అయోధ్య తీర్పుపై వివాదాస్పదాలు వద్దు

**- పోస్టింగులు పెడితే కేసులు బుక్ చేస్తాం - యూపీ డీజీపీ ఓపీ సింగ్**

లక్నో : చారిత్రాత్మకమైన అయోధ్యపై తీర్పు రానుండటంతో యూపీ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలూ తీసుకుంటోంది. అయోధ్య తీర్పుపై ఎవరైనా సోషల్ మీడియా వేదికగా వివాదాస్పద పోస్టులు పెడితే వారిపై జాతీయ భద్రతా చట్టం ప్రకారం కేసులు పెట్టడానికి వెనకాడమని యూపీ డీజీపీ ఓపీ సింగ్ స్పష్టంచేశారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరైనా తమ చేతుల్లోకి చట్టాన్ని తీసుకోడానికి అనుమతించం. మా ఇంటెలిజెన్స్ విభాగం సర్వ సన్నద్ధంగా ఉంది. శాంతిభద్రతలను దెబ్బతీసేందుకు ప్రయత్నించే వారిపై జాతీయ భద్రతా చట్టం ప్రకారం కేసులు పెడతాం అని డీజీపీ ప్రకటించారు. అంతేకాకుండా సోషల్ మాధ్యమాల్లో వస్తున్న పోస్టింగులను గమనించడానికి ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశామని, ఎలాంటి అభ్యంతరకరమైన పోస్టులు వచ్చినా వారిపై వెంటనే చర్య తీసుకుంటామని ఓపీ సింగ్ స్పష్టం చేశారు. అయోధ్య తీర్పు వస్తున్న నేపథ్యంలో ఎవరూ వివాదాస్పద, అసంబద్ధ వ్యాఖ్యలు చేయవద్దని సీఎం యోగి సహచర కేబినెట్ మంత్రులకు స్పష్టం చేశారు.

## పార్టీనీ నడిపించలేకపోతే సినిమాలు చేసుకోండి



తాడేపల్లి : పవన్ కల్యాణ్ లాంగ్ మార్చ్‌పై ఎమ్మెల్యే అంబటి రాంబాబు విమర్శలు ఎక్కుపెట్టారు. పవన్ సభలో భవన నిర్మాణ కార్మికులు ఎక్కడా కనిపించలేదని, జనసేన జెండాలు పట్టుకున్న టీడీపీ కార్యకర్తలు మాత్రమే కనిపించారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అద్భుతంగా పాలన చేస్తున్నారని, కానీ ఆ ఇద్దరు మూర్ఖులకు కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. టీడీపీ, జనసేన డీఎన్ఏ ఒక్కటేనని విమర్శించారు. బాబు హయాంలో వలసవెళ్లిన కార్మికుల గురించి పవన్ ఎందుకు మట్లాడలేదని అంబటి ప్రశ్నించారు. పవన్‌కు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తెలుసుకునే ఉద్దేశం లేదన్నారు. ఇష్టమొచ్చినట్టు మాట్లాడొద్దని పవన్‌ను హెచ్చరించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో అంబటి మీడియాతో మాట్లాడుతూ.. అక్రమ నివాసంలో ఉండొద్దని బాబుకు చెప్పగలరా. సభలో టీడీపీ స్క్రిప్టును పవన్ చదివి వినిపించారు. వైఎస్ జగన్ పోరాటాలు చూసే ఆయన్ని ప్రజలు సీఎంను చేశారు. పవన్‌కు ఓటేస్తే టీడీపీకి వెళ్తుందనే ప్రజలు మా పార్టీని గెలిపించారు. కూలిపోయిన టీడీపీ భవనాన్ని నిర్మించే పనిలో ఆయన ఉన్నారు. పవన్ కల్యాణ్ కన్ఫ్యూజన్, స్పష్టత లేని రాజకీయాలు చేస్తున్నారు. ఆయన ఇంతవరకు ఏం పోరాటం చేశారో చెప్పాలి. పార్టీనీ నడిపించలేక పోతే సినిమాలు చేసుకోండి. పవన్ ముమ్మాటికీ చంద్రబాబు దత్తపుత్రుడే. బాబు తప్పులు చేసినా ఆయన ప్రశ్నించడం లేదు. టీడీపీ గెలిచిన సీట్లు 23 కాదు, 24 అని తేలిపోయింది. వరదలు తగ్గగానే 10 రోజుల్లో ఇసుక కొరత తీరుస్తాం అని అంబటి అన్నారు.

## ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీకి పక్కా ఏర్పాట్లు

శ్రీకాకుళం: ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీకి పక్కా ఏర్పాట్లను చేయాలని సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ ఏర్పాట్లను పరిశీలించారు. విద్యుత్ దీపాలతో పాటు ఫ్లడ్ లైట్లు ఏర్పాట్లను పక్కాగా చేయాలని విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. టాయ్‌లెట్లు పరిశుభ్రతపై మున్సిపల్ అధికారులు శ్రద్ధ వహించాలని చెప్పారు. దోమల నివారణకు ఫ్యాగింగ్ చేపట్టాలన్నారు. రన్నింగ్ కు అనుకూలంగా ట్రాక్ ఏర్పాటు చేయాలన్నారు.

# శ్రీ సత్యదేవుని ఉత్సవాలపై సమీక్ష

**తెప్పోత్సవం, గిరి ప్రదక్షిణ**

**సమావేశం ఏర్పాట్లు పై మాట్లాడుతున్న ఈవో వి.త్రినాధరావు**

**సమావేశంలో పాల్గొన్న ఏసి రమేష్ బాబు, పిఆర్వో కొండలరావు**



అన్నవరం : తూ.గో. జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో కార్తీకమాసములో జరిగే తెప్పోత్సవం మరియు గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పై సోమవారం ఈవో వి.త్రినాధరావు అధ్యక్షతన పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈవో త్రినాధరావు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ శనివారం శ్రీ స్వామివారి తెప్ప మహోత్సవం సందర్భంగా సాయంత్రం 5 గం.ల నుండి కొండ దిగువన గల పంపా సరోవరం దగ్గర శ్రీ స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 7 గం.లకు పంపా సరోవరంలో శ్రీ స్వామి, అమ్మవార్ల తెప్ప మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగునని, అలాగే భక్తులు తిలకించుటకు పంపా ఘాట్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా 12వ తేదీ మంగళవారం శ్రీ సత్యదేవుని గిరి ప్రదక్షిణ మహోత్సవం ఉదయం 8 గం.ల నుండి కొండ దిగువన శ్రీ స్వామివారి తొలిపావాంచ నుండి ప్రారంభించబడునని, అలాగే శ్రీ స్వామివారి గిరి ప్రదక్షిణ చేయు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు యంత్రాంగంచే ట్రాఫిక్ నియంత్రించి రహదారిపై వాహనములు అన్నియూ ఒక మార్గములోను, భక్తులు ఒక మార్గములోను వెళుటకు తగు చర్యలు చేపట్టుచున్నామని, గిరి ప్రదక్షిణ చేయు భక్తులకు దాతల సహయ సహకారములతో వివిధ కౌంటర్ల ద్వారా భక్తులకు పండ్లు, పాలు, మజ్జిగ, త్రాగునీరు వంటి సౌకర్యాలను భక్తులకు ఏవిధమైన అసౌకర్యములు కలుగ కుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి దేవస్థానం భద్రతా సిబ్బంది మరియు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసామని, అలాగే శ్రీవారి సేవా సిబ్బంది చే భక్తులకు మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేసి కౌంటరు యందు వితరణ, మరియు గిరి ప్రదక్షిణ మార్గ మధ్యలో పలుచోట్ల తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసామని, అదేవిధంగా దేవస్థానం వారి సహయ సహకారములే కాకుండా ఇతర దాతల సహయ సహకారములతో భక్తులకు పండ్లు, మంచినీరు, పాలు మరియు ఇతర పదార్థాలు వితరణ చేయుటకు కౌంటర్లు ఏర్పాటు చేసామని తెలిపారు. అలాగే భక్తులు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా మార్గ మధ్యలో ప్రాధమిక చికిత్స కేంద్రం మరియు ఎమర్జెన్సీ అంబులెన్సును ఏర్పాటు చేసామని తెలిపారు. అలాగే సాయంత్రం 6 గం.లకు కొండ దిగువన పంపా సరోవరంలో పంపా హారతులు మరియు రాత్రి 8 గం.లకు కొండ దిగువన తొలిపావాంచ వద్ద జ్వాలా తోరణము నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసి రమేష్ బాబు, పిఆర్వో కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులను ఆదుకోండి

**సీఎంకు ముద్రగడ ఘాటు లేఖ**

కాకినాడ : ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక కొరతపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని విమర్శిస్తూ కాపు ఉద్యమనేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఘాటు లేఖ రాశారు. ఇసుక ప్రజలకు ప్రకృతి ఇచ్చిన వరం.. దానికి ప్రభుత్వం అడ్డం పడరాదు. ఇసుక అందించలేనపుడు రాష్ట్రం దాటకుండా నిఘా పెట్టి రాష్ట్రం లోపల ప్రజలు ఎక్కడ దొరికితే అక్కడ ఇసుకను ఉచితంగా తీసుకునేలా వెంటనే ఆదేశాలు ఇవ్వండి. ప్రజలు సుఖంగా బతికేలా పాలన ఉండాలి. ఇసుక కొరత లాంటి కారణాలు ప్రజల ఆత్మహత్యలకు దారితీయడం దారుణం. సమాజంలో మేధావి నుండి సామాన్యుడి వరకూ ఇసుక పాలసీపై తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి భూములు అమ్మబోతున్నారన్న వార్తలు వింటున్నాం. ఎన్నికల సమయంలో చెప్పని ఎన్నో పథకాలు కొత్తగా పెట్టాలని చూస్తున్నారు.

వాటి అమలుకు తేదీలు ప్రకటిస్తున్నారు. కానీ అందులో మా కాపుల రిజర్వేషన్ అంశం లేకపోవడం మా కాపులు చేసుకున్న పాపంగా భావిస్తున్నాం.

మీరు పరిపాలన చేస్తున్న తీరు మీరు తీవ్ర అభద్రతా భావంలో ఉన్నారని తెలియజేస్తోంది అని జగన్‌కు రాసిన లేఖలో ముద్రగడ పేర్కొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com